303155

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 280

విజయవాడ, ఆదివారం 12-1-1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 10 పుటలు : 15 పైసలు



రొడీషియా పైకామన్వెల్త్ సభలో ఏకాభిప్రాయానికి ఆస్కారంలేని స్థితి

ఢిల్లీ రాగానే విమానాశ్రయంలో ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన

ఫియర్ లెస్, నిబ్ మార్ ప్రతిపాదనల మధ్య పొంతనం కుదరదని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 11 :

రొడీషియా సమస్యకు పరిష్కారం కనుగొనాలని కామన్వెల్త్ ప్రధానులకు ప్రగాఢమైన వాంఛ కలదని అయితే పరిష్కార ప్రతిపాదనలు పొంతనం కుదరేవిగా లేవని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రకటించారు.

లండన్‌లో కామన్వెల్త్ నాయకుల సభలో పాల్గొని తిరిగి వచ్చిన అనంతరము శ్రీమతి గాంధి పాలం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నిబ్ మార్ (మెజారిటీ పాలన ఏర్పడనిదే స్వాతంత్ర్యం ఇవ్వరాదు) సూత్రాలకు, ఫియర్‌లెస్ ప్రతిపాదనలకు మధ్య పొంతనం ఎలా కుదురుతుందో తనకు తెలియడం లేదన్నారు.

రొడీషియాపై కామన్వెల్త్ ఏకాభిప్రాయం వ్యక్తం చేసే అవకాశం కలదా ? అని ప్రశ్నించగా దీనిని గురించి రాను ఎక్కువ చెప్పజాలనని అన్నారు. ప్రతివారు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారని అంతా నిబ్ మార్ సూత్రాలను అంగీకరించారని అయితే నిబ్‌మార్ సూత్రాలకు, ఫియర్‌లెస్ ప్రతిపాదనలకు మధ్య పొంతనం సాధ్యమని కొందరు అనుకుంటున్నారని, ఇది ఎలా సాధ్యమో తనకు అవగాహన కావడం లేదని ఆమె అన్నారు.

రొడీషియాపై మీరు తీసుకున్న చొరవకు ఫలితం ఏమిటి అని ప్రశ్నించగా, ఫలితం ఏమీ లేదు. ఈ విషయంపై మేము ఒకరి నొకరం బాగా అవగాహన చేసుకున్నాం అని తెలిపారు.

కొన్ని ఆఫ్రికన్ దేశాలలోని భారతీయుల సమస్యలపై విలేఖరులు అడిగిన ప్రశ్నకు శ్రీమతి గాంధి బదులు చెబుతూ, ఆ దేశాల నాయకులతో తాను క్లుప్తంగా చర్చించానన్నారు కామన్వెల్త్ సభలో పాల్గొనేందుకు ఇంకా లండన్‌లో ఉన్న భారత విదేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ బి.ఆర్. భగత్ ఈ సమస్యలపై ఆయా నాయకులతో చర్చలు జరుపుతారని, వాస్తవానికి వలస వ్యవహారాల పరిశీలనకు చిన్న సంఘం ఏర్పడిందని, వలసలను గురించి విస్తృతంగా చర్చలు జరుగుతాయని ఆమె తెలిపారు.

కామన్వెల్త్ మహాసభ ప్రయోజనాలను గురించి ఆమె ప్రస్తావిస్తూ, ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నాయకులు ఈ విధంగా ఒక చోట కలుసుకోవడంలో ఎంతో విలువ వుందని, వాస్తవానికి ప్రతి ఖండం ఈ సభలో ప్రాతినిధ్యం వహించిందని అన్నారు.

నిబ్‌మార్ సూత్రాలకు బ్రిటిష్ అధికారులు అంగీకరించారా ? అని ప్రశ్నించగా వారు ఆ సూత్రాలకు తాము కట్టుబడి

(మిగతా 4 వ పేజీలో)

9 వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవ సభలో గౌరవ డాక్టరేట్‌కు స్వీకరించిన సందర్భంగా ఇరాన్ రాజు షాహన్ షా ప్రసంగిస్తున్న దృశ్యం

హైదరాబాద్‌లో నైలాన్ ఫ్యాక్టరీ

ప్రభుత్వ పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : దాదాపు 11 కోట్ల రూపాయల పెట్టుబడితో హైదరాబాద్‌లో నైలాన్ ఫ్యాక్టరీ నెలకొల్పే విషయం ప్రభుత్వ పరిశీలనలోఉంది.

దాని పెట్టుబడికి లైసెన్సు కలదు పొందినట్లు వారు తెలిపారని హైదరాబాదుకు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్థలం యివ్వడానికి కూడా సంసిద్ధత తెలిపింది.

భారత్ సూచనపై పాకిస్తాన్ వైఖరి

ఇదివరకే వివరించినట్లు చెప్పడానికి ఢిల్లీలోని పాక్ హైకమిషన్ యత్నం

న్యూఢిల్లీ, జనవరి 11 :

భారత్, పాకిస్తాన్ వివాదాల పరిష్కార యంత్రాంగం విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం తన వైఖరిని యిదివరకే సవిస్తరంగా వివరించి వున్నదని చెప్పడానికి ప్రయత్నిస్తూ ఇక్కడి పాకిస్తానీ దౌత్యకార్యాలయం నేడొక పత్రికా ప్రకటన జారీ చేసింది.

పాకిస్తాన్ హైకమిషనర్ నిన్న భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవలసింగ్‌ను కలుసుకొన్నప్పుడు భారత పాకిస్తాన్‌ల వివాదాల పరిష్కార యంత్రాంగం విషయంలో తన ప్రభుత్వ వైఖరిని గుర్తుకు తెచ్చారని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పాకిస్తాన్ వైఖరిని 1968 నవంబర్‌లో ఇస్లామాబాద్‌లో భారత దౌత్య ప్రతినిధికి వివరించడంజరిగింది. అయితే భారత్ తన ప్రతిపాదనను పాక్ హైకమిషనర్‌కు నిన్న లాంఛనప్రాయంగా తెలియపరచక ముందే సమస్త్యాయంత్రాంగంపై పాకిస్తాన్ వైఖరిని ఎలా వివరించగలిగారో స్పష్టం కాలేదు బహుశా ఉభయ దేశాలమధ్య ప్రస్తుతం వున్న సమస్యలు తలయెత్తగల సమస్యల పరిష్కారానికి యంత్రాంగం ఎలా వుండాలో నిర్వచించడానికి నిర్యుద్ధ సంధితో పాటు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని గత అక్టోబర్‌లో అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేసిన ప్రతిపాదన గురించి ప్రస్తావన జరిగి వుండవచ్చు.

జోర్డాన్ సీమరాంపై ఇజ్రేల్ దాడులు

టెల్‌అవీవ్, జనవరి 11 : జైసాన్‌లోయ ఉత్తర భాగానికి ఎదురుగా ఉన్న జోర్డాన్ స్థావరాలపై నేడు ఇజ్రేల్ విమానాలు దాడులు చేశాయని, ఇజ్రేల్ సైనిక ప్రతినిధి తెలియజేశారు.

జోర్డాన్‌వారు కాల్పులు జరిపారు. ఇజ్రేల్ దళాలు ఎదురుకాల్పులు జరిపాయి.

హిందీ వార్తల ప్రసార వేళలు

మార్పే ప్రతిపాదన లేదు

న్యూఢిల్లీ, జనవరి 11 : ఆకాశవాణిలో హిందీ వార్తాప్రసార వేళలను మార్పుచేసే విషయమై ఎటువంటి ప్రతిపాదనగాని రేడియో, సమాచార మంత్రిత్వశాఖ పరిశీలనలో లేదని అధికారపూర్వకంగా నేడిక్కడ తెలియజేయబడింది.

మద్రాసు స్టేషన్లు ప్రసారం చేస్తున్న నేవ్‌లెంత్స్‌లను సవరించే సమస్య సాంకేతిక విషయాలకు సంబంధించినదని రేడియో మాసాచార మంత్రిత్వ శాఖవారు చెప్పారు.

లాటరీల నిర్వహణ ఆంధ్రప్రదేశ్ పరాలోచన

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : లాటరీలు నడపడంవల్ల వ్యతిరేకత ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం యిప్పుడా విషయమై పునరాలోచన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యిక్కడ చేసిన సూచనవల్ల తెలుస్తున్నది.

ఉస్మానియా పట్టభద్రుల సంఘానికి చెందిన ఆర్థిక సంఘం నేటి సాయంత్రం ఎగ్జిబిషన్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిపై ఏర్పాటు చేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ, రాష్ట్రప్రజలు జూదాలకు పాల్పడకుండా తమ ప్రాథమిక అవసరాలు తీర్చుకోవాలని రాష్ట్రప్రభుత్వం కోరుతున్నదని, అందువల్లనే లాటరీలను వ్యతిరేకిస్తున్నదని ఆయన అన్నారు.

అయితే పొరుగు రాష్ట్రప్రభుత్వాల లాటరీ టికెట్లు రాష్ట్రంలో విపరీతంగా అమ్ముడు పోతున్నందువల్ల రాష్ట్రప్రభుత్వం, తాము సందిగ్ధావస్థలోపడ్డామని ఆయన వివరించారు.

మద్రాసు, ఒరిస్సా రాష్ట్రప్రభుత్వాలు యింతవరకే లాటరీలు ప్రారంభించినవని, వైజాగ్ వాటిని అనుసరించడానికి దాదాపు నిర్ణయం చేసిందని ఆయన తెలిపారు.

మద్రాసు ప్రభుత్వ లాటరీ టికెట్లు 40

(మిగతా 5వ కాలంలో)

పాట్నా సమీపంలో పోలీసు కాల్పులు

ఒకని మృతి 2 చోట్ల దౌర్జన్యకాండ: నిజలింగప్ప కారుపై రాళ్లవర్షం

పాట్నా, జనవరి 11 :

తూర్పు రైల్వేకు చెందిన కాశీరత్, ఆరా స్టేషనుల వద్ద పెక్కు మంది చెలరేగి దౌర్జన్య దర్యలకు పూనుకొన్న సమయంలో పోలీసులు కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడు ఆరుగురు గాయపడ్డారు. ఈ గుంపులలో అత్యధిక సంఖ్యాకులు విద్యార్థులు.

అలాగే నిర్వాసితుల గుంపు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప ప్రయాణిస్తున్న కారుపై దాడిజరిపి, దానిని ధ్వంసం చేశారు. ఒక బహిరంగసభలో ప్రసంగించడానికి ఆయన ఆ కారులో గాంధి మైదానానికి వెడుతున్నారు. శ్రీ నిజలింగప్పకు గాయాలు తగులలేదు. ఆయన ఆ సభను రద్దుచేసుకుని యిక్కడకు తిరిగి వచ్చారు.

మహారాజ్ గంజ్ విద్యార్థులు కాశీరత్‌లో కాల్పులు వార్త విన్నవెంటనే శ్రీ నిజలింగప్ప సభలోనే నిర్ణయం చేసి పందిరిని చిన్నాభిన్నం చేసి, వైర్కులు, సభాప్రాంతంలో నిలబెట్టిన కొన్ని కార్లను ధ్వంసం చేసివేశారు.

టికెట్లు లేకుండా ప్రయాణం చేశారన్న ఆరోపణపై ప్రత్యేక రైళ్ళలో బృందం కొందరిని అరెస్టు చేయడంతో కాశీరత్‌లో సంక్షుభితత ప్రజ్వరిల్లింది.

ఆరా జిల్లా మజిస్ట్రేటు ట్రంక్ కాలు మీదుగా యు. ఎన్. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, గుంపులు ఆరా రైల్వేస్టేషన్‌పై కూడా దాడిజరిపి, రైల్వే ఆస్తులను కూడా ధ్వంసం చేశారని పేర్కొన్నారు. వారు రైల్వే ఆస్తులు కొన్నింటికి నిప్పుపెట్టడానికి ప్రయత్నించారు. ఆ ప్రయత్నం భగ్నం చేయబడినట్లు ఆయన తెలిపారు.

ఆరాలో నేడు సాయంత్రం 5 గంటల వరకు నిర్వాసిత బ్రతిక్కింగా ఉన్నారు ఆయన చెప్పారు.

ఆరా స్టేషనులో ప్రత్యేక నిజలింగప్ప టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న కొందరిని అరెస్టు చేయడంతో, అక్కడ చేరిన గుంపు దిగ్భ్రాంతులకు పూనుకున్నది. వారు తమని బృందంపై రాళ్ళు, కర్రలతో దాడిచేశారు. మొగల్‌సరాయ్—పాట్నా పాసింజర్‌కు నిప్పు పెట్టడానికి కూడా వారు ప్రయత్నించారు.

నిజలింగప్ప వెంటనున్న పోలీసులు కాల్పులు జరపగా నుగ్గురు గాయపడ్డారు. అందులో ఒకరు ఆ తర్వాత ఆసుపత్రిలో మరణించారు. శవపరీక్షకోసం ఆ వ్యక్తి మృతదేహాన్ని యిక్కడకు తీసుకురావడం జరిగింది.

ఆరాలో పరిస్థితి కారణంగా శ్రీ నిజలింగప్ప, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మతో కలసి యిక్కడకు తిరిగివచ్చారు.

శ్రీ నిజలింగప్ప నిన్నకు ప్రవాస నిమిత్తం లక్నోలో సర్వేనున్నారు. (యు.ఎన్.ఐ.)

జంటనగరాలలో పాఠశాలలకు సెలవులు

హైదరాబాద్, జనవరి 11 : జంటనగరాలలో ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలకు 12 నుంచి 21 వ తేదీవరకు సెలవుగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించారు.

8వ కాలం తరువాయి

లక్షల రూపాయలు నిలువైనవి నెల్లూరు, సరిహద్దు ఆంధ్ర జిల్లాలలో అమ్ముడుపోయి నట్లు తమకు పత్రికలు అందిందని ఆయన అన్నారు. అందువల్ల ఆర్థికవనరులు అత్యల్పంతో వున్న ఆంధ్రప్రభుత్వం కూడా లాటరీ నిర్వహించాలన్న నిర్ణయం చేయవలసినదని ఆయన సూచించారు.



హోల్ సేల్ డిస్ట్రిబ్యూటర్స్

చెల్లారావ్స్, 3/4 గోడౌన్ విధి, మద్రాసు-1. చెల్లారావ్స్, బిడ్ రోడ్, గన్ హౌండ్రి, హైదరాబాదు.
ప్రత్యేక కాలాలు చెల్లారావ్స్, 181, సుల్తాన్ రోడ్ & 86, గాంధీరోడ్, [illegible] * చెల్లారావ్స్, [illegible], గవర్నర్ పేట, విజయవాడ. * [illegible] అండ్ కంపెనీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్. * [illegible] ఎంటర్‌ప్రైజెస్, [illegible] * [illegible] రోడ్, [illegible] * [illegible] రోడ్, [illegible] * [illegible] రోడ్, 54 సింగారతోట వీధి, తిరుచ్చి.

ఆంధ్రపత్రిక
సంక్రాంతి సంచిక
ఆంధ్రపత్రిక సంక్రాంతి సంచిక వివిధ వ్యాసాలతో, చక్కటి పటంతో వెలువడుతుంది. పాఠకులు, ఏజెంట్లు గమనించగలరు.
మేనేజరు.

సాంకేతిక శిక్షణ

మీరు పిఠాపురంలోనుండే రేడియో మెకానిక్ యీరు చేయడానికి తెలుగు భాషలో నేర్చు తరి పాఠ శాల. మా పాఠశాలలో చేరడానికి తక్కణమే 1 రూపాయి మనియార్డరు చేసి మా ప్రాస్పెక్టస్‌ను పొందండి.
NANDAGOPAL RADIO HOME.
29,Kappalpoiu Chetty t.,Madras -21

వైద్యము

హోమియోపతి పోస్టుద్వారా బోధింపబడును. ఉన్నత M.D.H. డిప్లొమాఖ్యబడును. చక్కని జీవితమార్గంపథిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి.
Premier Homoeopathic Medical College,Sector 22-B, Chandigarh

లాభసాటి వ్యాపారము

మా ప్రపంచ ప్రఖ్యాత "జపాన్ మోడల్" పాకెట్ ట్రాన్సిస్టర్‌కు నెలకు రు. 450 జీతంమీద లేక 35% కమిషన్‌మీద ఆర్డర్లు పొందుటకు పూర్తి టైమ్/పార్టు టైమ్‌నందు పనిచేయుటకు స్త్రీపురుషులు ఇండియా అంతటా కావలెను. శాంపిల్ సెట్‌కు వెంటనే వ్రాయండి.
Employment Officer (A P M-88 Box-1564, Delhi-6.

ఇప్పుడు రు 5/-నంతున వాయిదాలపై మీ యింటివద్ద నేహొందండి:



AIR MASTER
ట్రాన్సిస్టర్ ఆల్‌వర్డ్ 3 బ్యాండ్స్, 8 ట్రాన్సిస్టర్లు గ్యారంటీ గలిగి. నైట్‌లాంప్ అమర్చబడినది. నేడే మీ ఆర్డరును ఇంగ్లీషులో వ్రాయండి.
PHILCO INDIA
Post Box No. 1420 Delhi.

మోటారు సైకిళ్ళ అమ్మకము

1965 రాయల్‌ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 5300 రు.లకు మరియు మాన్‌లెస్ 3.5 షాక్ అబ్జార్బర్‌తో సహా రు 3200 లకు అమ్మబడును. ఈ రెండు చక్కగా పనిచేయు స్థితిలోనున్నవి. మార్చి '69 వరకు పన్నులు చెల్లింపబడి యున్నవి వివరములకు: శ్రీ రాజరత్నం, 1వ, అండర్సన్ వీధి, అయనావరం, (మద్రాసు ట్రాన్స్‌పోర్ట్‌పైడ్ పక్కన) మద్రాస్-23.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ
ఆత్మకూరు (కర్నూలు జిల్లా)
కలప వేలం

కర్నూలుజిల్లా ఆత్మకూరు డివిజనులోని కే. వి. రైను కంప, తంగెడుచెక్క, వేలములు ఆత్మకూరు జిల్లా అటవీ శాఖాధికారి వల్లగానీ వారి పరిధి వల్లగానీ ఆత్మకూరు జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయములో 18-1-69తేది 11 గం॥ నుండి ప్రారంభమగును. వేలం వివరములు, వాటి నిబంధనలు ఆత్మకూరు జిల్లా అటవీశాఖాధికారి ఆఫీసు నుండి పొందవచ్చును.
(సం. డి. పి. చౌదరి
జిల్లా అటవీశాఖాధికారి, ఆత్మకూరు.

భారత్ హెవీ ప్లేట్ & వెసెల్స్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
"బ్రేకెన్ ఆపరేటర్" ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
అర్హతలు, అనుభవము:—
అభ్యర్థులు కనీసము మిడిల్ సెకండరీ స్కూలు దశ వరకు చదివి యుండి ఇంగ్లీషు వ్రాయను, చదువను తెలిసి యుండవలెను. టాటా పి అండ్ హెచ్, కోర్స్ వగైరా వివిధ రకముల హెవీ డ్యూటీ మెషిన్ బ్రేకెన్లు ఆపరేషను, మెయింటెనెన్సులో కనీసము అయిదు సంవత్సరములు అనుభవము కలిగి యుండవలెను. బ్రేకు పర్కుకు నిర్దేశించిన సిగ్నల్స్‌తోనూ, రిగ్గింగ్, స్లింజింగ్‌లలో కూడా అనుభవము పొంది యుండవలెను. ఎక్విప్‌మెంటు, యంత్ర సామగ్రి, స్ట్రక్చరల్ ఎక్విప్‌మెంట్ వగైరా పరిజ్ఞాన ఏనిలు బాగుగ తెలిసి యుండవలెను.
హెవీ హెవీకల్ డ్రైవింగ్ లైసెన్సు కూడ కలిగి యుండవలెను.
అన్ని సమాసముగ వుంటూ, హెచ్చు విద్యార్హతలు కలిగి యున్నవారికి, షెడ్యూలు కులములు/తెగలు అభ్యర్థులుమ, మాజీ సైనిక సిబ్బందికి, బర్మా శరణార్థులకు, ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజులో రిజిస్టరు చేయించుకొన్న వారికి ప్రాధాన్యత చూపబడును.
జీతం:స్కేలు:—నిర్వహించబడు పోస్టులో అభ్యర్థుల ప్రావీణ్యతనుబట్టి ఈ క్రింది స్కేళ్లలో ఒక దానియందు అభ్యర్థుల నియామకం జరుగును.
రు. 110 3—140.
రు. 110 4—170.
రు. 110 5—200.
పని ప్రదేశాలు కంపెనీల నిబంధనలనుసరించి మారవచ్చును లుగర అలవెన్సులు లున్నవి.
వయస్సు:—30 సం. లకు మించరాదు.
అభ్యర్థులు వారివారి విద్యార్హతలకు గాను అభ్యర్థులు ఈ క్రింది చిరునామాకు స్వంతచిరునామాతో (25 సెం.మీ × 10 సెం.మీ. సైజు) రు 0—35 స్టాంపులన్నవి పి అంటించబడినవి మనియార్డరు పంపించవలెను. అన్ని వివరములు స్పష్టముగా పూర్తిచేసి పరిశీలనకు ఈ క్రింది చిరునామాకు వారు 10—2—1969 లోగా చేరునట్లు పంపగలరు.
పీర్సనల్ ఆఫీసర్
భారత హెవీప్లేట్ & వెసెల్స్ లిమిటెడ్,
47—9—16వ డివిజన్
విశాఖపట్నం—4 (ఆం.ప్ర)

ప్రకటన

శుభవార్త వ్యాపారస్థులకు, లోటు రుజ మార్గులకు పిల్లలకు, లోటులను పూరించుటకు చేయుటకు క్రిమి నాశనమునకు, మా నీమ్ డీ ఆయిల్డ్ కేక్ అండ్ మువ్వా డీ ఆయిల్డ్ కేకు (నూనె తీసిన వేపపిట్ట మరియు విప్ప పిట్టలు) వాడండి. శ్రీ శ్రీనివాస ఆయిల్స్ అండ్ ఫెర్టిలైజర్సు, కిల్లారు R S., P O అనంతపురం జిల్లా.

బెరిలిన్ వస్త్రముల

హెచ్చు ధరలు ఎలా కొనుటకు విలువగల శ్రేష్టమైన ఆకర్షణీయమైన బెరిలిన్ వస్త్రములు మావద్ద లభించును ప్రచారానికై తగ్గింపు ధరలో పాంట్ & షర్ట్ గల ఒక సెట్టు రు.25/— వంతున 3 నెలల వరకు అమ్మబడును. పోస్టేజి అదనం. ఇష్టం లేకున్న డబ్బు వాపస్ ఇవ్వబడును. వెంటనే ఆర్డరు వ్రాయండి
MODERN AGENCIES (A-M)
Purani Godown Gaya

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు
టెండరు నోటీసు

కొప్పూరువందలి, నెల్లూరు థర్మల్ స్టేషన్‌వద్ద, రైల్వే వాగుమలమంటి నేలబొగ్గు క్రిందికి దింపుటకు మరియు పేర్చి పెట్టుటకు నిర్ణీత ఫారములో సీలు వేసిన టెండర్లను, యీ క్రింద నంతకము దారునకు 24—1—1969 తేది సా॥ 12 గంటలలోగా చేరునట్లు దాఖలు చేయుకోరబడుచున్నవి. టెండరు అగ్రిమెంటు ఫారము K2. టెండర్లు అదే దినము సా॥ 3 గంటలకు ఆ సమయంలో హాజరైయున్న టెండరర్లు లేక వారిఅధికారములగల ప్రతినిధులు ఎదుట తెరువబడును. టెండరు స్పెసిఫికేషనులు సూపరింటెండింగ్ ఇంజనీరు/ఆపరేషన్/నెల్లూరు వారి ఆఫీసునందు, పెట్టు ఒకటికి రు. 5.15 వంతున ఎం. ఓ. ద్వారా లేక లాభముగా, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్/నెల్లూరువారి ఆఫీసునందలి చీఫ్ అకౌంటెంటు / ఎక్స్‌పెండిచర్ వారికి తేది 20—1—1969 సా॥ 5 గంటలలోగా చేరునట్లు చెల్లించి పొందవచ్చును.
స్పెసిఫికేషన్‌ల ఖరీదు మరి యే యితర విధములలో చెల్లించినను అందుకొనబడవు. సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్, నెల్లూరువారు, యే కారణములను తెలుపక, దాఖలైన టెండర్లలో దేనినైనను లేక అన్నింటిని త్రోసివుచ్చగల అధికారమును రిజర్వు చేసికొనియున్నారు.
సూపరింటెండింగ్ ఇంజనీరు
ఆపరేషన్, నెల్లూరు.
తంతి : Nelenger ఫోన్ : 398

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అమ్మకపు నోటీసు

Dis. No. 5034 M/30-12-68

2 5 టిర్ల కపాసిటీగల పాత డ్రమ్ములు 90 (బొంబై కొనుటకై, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. తాండవ రిజర్వాయరు డివిజను, తాండవ డాంసైట్‌పాస్ట్, యస్ సత్రవరం, విశిష్టపట్నం తాలూకా, విశాఖపట్నం జిల్లా, వారిచే 29—1—69 తేదీ సా॥ 4-30 గంటలవరకు సీల్డు టెండర్లు ఆహ్వానింపబడి అదేదినము సా॥4-45 గంటలకు, ఆ సమయములో హాజరైయున్న టెండరర్లు లేక వారి అధికారము గల ప్రతినిధుల ఎదుట తెరువబడును. టెండరు స్పెసిఫికేషనులు సూపరింటెండింగ్ ఇంజనీరు/తాండవ డాంసైట్ సెంట్రల్ స్టోర్స్ వద్ద తనిఖీ చేసి కొనవలసినదిగా టెండరర్లను కోరడమైనది.
టెండరు షెడ్యూళ్లకు దరఖాస్తులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తాండవ రిజర్వాయర్ డివిజన్ వారికి, 28—1—69 తేదీన లేక అంతకు ముందుగానే చేరునట్లు పంపవలెను. 28—1—69 తేదీకి తరువాత దాఖలైన టెండర్లు గుర్తింపబడవు.
టెండరు షెడ్యూళ్లు 18-1-69 తేదీ నుండి అమ్మకమునకు లభించును. కాబట్టి టెండర్లు దాఖలు చేయగోరు టెండరర్లు, టెండరు షెడ్యూళ్లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. తాండవ రిజర్వాయర్ డివిజను, వారినుండి ఆఫీసు వేళలో సెట్టు ఒకటికి అమ్మకపు పన్నుతో సహా రు. 5 15 మనియార్డరు లేక డిమాండ్ డ్రాఫ్ లేక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. తాండవ రిజర్వాయరు డివిజను వారికి చెందునట్లు "PWD-III-O.R." భాతాకు జమ కట్టిన చలానాద్వారాగాని ఫారము ఖరీదు చెల్లించి పొందవచ్చును.
టెండరు షెడ్యూలు ఖరీదు దాఖలుచేయు టెండరరు ధరావత్తు క్రింద రు. 500లను రెవిన్యూ డిపాజిట్సు అకౌంటుకు చెల్లించిన చలానా ద్వారాగాని లేక వర్తింపబడు సందర్భ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిమాండ్ (డ్రాఫ్ గానీ. తాండవ రిజర్వాయరు డివిజన్ పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికి చెల్లించ దునట్లు డిపాజిటు చేయవలెను.
టెండర్ల డిపార్టుమెంటువే వప్పుచేయబడు నిర్ణీత ఫారములోనే దాఖలుచేయవలెను (వి ఇతరులకు మార్గ కూడదు) వీనిని సీల్డు కవరులో వేసి, కవరుమీద పాత డ్రమ్ముల కొనుగోలుకు టెండరు అని వ్రాసి టెండరరు అడ్రసుకూడా దానిపై వ్రాసి ఈ క్రింది అడ్రసుకు పంపవలెను.
ఎం. సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు.డి.,
తాండవ రిజర్వాయర్ డివిజన్,
తాండవ డాం సైట్, తాండవ,
వర్తీపట్నం తాలూకా, విశాఖపట్నం జిల్లా.

జాతీయ భావాన్ని పెంపొందించండి
మహారాష్ట్రులకు శ్రీ చవాన్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11 : భాషాప్రయుక్త సామరస్యాన్ని నెలకొల్పినందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ అభినందించారు. కలసి మెలసి జీవించవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.
బృహన్మహారాష్ట్ర పరిషత్ 29 వ వార్షికోత్సవ సందర్భంగా ఆయన ప్రసంగించారు. బొంబాయి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పి. బి. గజేంద్రగడ్కర్ అధ్యక్షత వహించారు.
స్థానిక జీవనంతో పోటీలేకున్నంతవరకు వ్యక్తిత్వం, సంస్కృతి పరిరక్షించాలన్నారు.
భాషాపరియుకంగా అల్పసంఖ్యాకులకు అధిక సంఖ్యాకులు తోడ్పడాలని శ్రీ చవాన్ అన్నారు.
ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న మహారాష్ట్రులు జాతీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని కోరారు. జాతిసమైక్యతకు వారి ప్రవర్తన దోహదం చేయాలన్నారు.
భాషావియుకంగా అల్పసంఖ్యాకులకు సమానమైన, న్యాయమైన సౌకర్యాలు కలుగజేయడం ప్రభుత్వం విధానమని వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. అవగాహనతోను, సహకారభావంతోను రాష్ట్రంలోని మహారాష్ట్రులు నివసిస్తున్నందుకు ముఖ్యమంత్రి సంతసం వెలిబుచ్చారు.
ప్రదర్శనకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ప్రారంభోత్సవం చేశారు.
అభ్యుదయ సంఘాధ్యక్షుడు శ్రీ గోపాలరావు ఎక్బోటే స్వాగతం చెప్పారు.

—:o:—

హైదరాబాద్, జనవరి 11 : ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సికింద్రాబాదు కంటోన్‌మెంట్ నియోజకవర్గం నుంచి ఉపఎన్నిక ఫిబ్రవరి 17 న జరుగుతుంది. శ్రీ వి. రామారావు మరణంవల్ల జరుగుతున్న ఈ ఉపఎన్నికలో నామినేషనుల స్వీకరణకు తుదిరోజు జనవరి 23. నాని పరిశీలన జనవరి 24. ఉపసంహరణ జనవరి 27. పోలింగ్ ఫిబ్రవరి 2.

హోమియోపతి

హోమియోపతి కోర్సు పోస్టుద్వారా చదివి, M. D. H. Diploma పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి. వివరములకు :
Hind Homeopathic College, (A.P.M.). Sonepat (Haryana.)

కైకలూరు గ్రామపంచాయితి
టెండరు ప్రకటన

Roc. No. 625/68A1 D.30-12-1968

కృష్ణాజిల్లా కైకలూరు గ్రామపంచాయితీకి ఈక్రింద సదుపరించిన పనులకు టెండర్లు 31—1—1969 తేదీ శుక్రవారము సాయంత్రము 3—30 గంటల వరకు సీల్డు టెండర్లు పంచాయితీ ఆఫీసువద్ద సదరు గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గానీ కైక వారి అనుమతిని పొందిన వారిచేగాని, తీసుకోబడి, అదేరోజు 4—00 గంటలకు టెండరు దార్ల సమ్మతిన తెరువబడును. సదరు అయిటములకు నూటికి 5% చొప్పున ధరావత్తు చెల్లించి టెండరుతో రసీదు జతపరి పంపవలయును. టెండరు షరతులు ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పనుల వివరము

1. ఈ పంచాయితీ ఏరియాలో 22 రోడ్డు పనులు చేయుటకు.
ఎస్టిమేటు మొత్తం : రు. 43730
ధరావతు : రు. 5% చొప్పున
2. 1969—70 సం. నకు కైకలూరు గ్రామపంచాయితీకి స్టేషనరీ వస్తువులు సప్లయి చేయుట.
ధరావతు : రు. 100
3. ఈ పంచాయితీ శ్రీ నీలం సంజీవరెడ్డి మార్కెట్ బిల్డింగ్స్ కాంపౌండ్ వాల్సుకు మూడువైపుల మూడు గేటులను సర్దుబాటు చేయుట. సైజు-గేటు 11' × 5'-2" అయిరన్ యాంగిల్స్ 3/4" అయిరన్ స్క్వేర్‌రాడ్
ధరావత్తు : రు. 200

(సం) వి. వెంకటేశ్వర్లు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కైకలూరు గ్రామపంచాయితీ.

ఉయ్యూరు గ్రామపంచాయితీ
టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా ఉయ్యూరు గ్రామపంచాయితీ ఏరియాని వివిధ ప్రదేశములలో పైప్ లైనులు వేసి, మరచినీటి బుళాయిలు ఏర్పాటు చేయుటకు, ఈ క్రింది పనులకు చేసినవారిచే, ఉయ్యూరు గ్రామపంచాయితీ ఆఫీసులో 24—1—69వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు రెజిస్టర్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంకాలము 4—30 గంటలకు, అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరుతోపాటు ఎస్టిమేటు మొత్తములో 5% రొక్కంగాని బ్యాంకు డిపాజిట్టు చెల్లించవలెను.
ఎస్టిమేటు వివరములు, టెండరు షరతులు, ఆఫీసులో తెలుసుకొనవచ్చును.
11 పనులు రూపాయల ఎస్టిమేట్ల మొత్తం: 26,610/— రు.
Note: కాబట్టి ప్రతి అయిటమునకు విడివిడిగా టెండరులో రేట్లు నమోదు చేయవలెను.
(సం.) కె. జయదేవ వర్మ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ఉయ్యూరు గ్రామపంచాయితీ.

ఇరాన్‌రాజు షాహన్‌షా అర్యమిహిర్ శనివారం 9 న హైదరాబాదుకు వచ్చినప్పుడు విమానాశ్రయంలో మేయరు శ్రీమతి కుముదినీనాయక్, గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి స్వాగతం చెప్పారు. రాజావెంట వచ్చిన కేంద్రమంత్రి శ్రీ కరణ్‌సింగ్ కూడా ఈ చిత్రంలో వున్నారు.

నిజామాబాద్‌లో విద్యార్థుల ఊరేగింపు
తెలంగాణా రక్షణలకోసం నినాదాలు

నిజామాబాద్, జనవరి 11 : తెలంగాణా రక్షణలను కొనసాగించాలని కోరుతూ పట్టణ విద్యార్థులు ప్రధాన వీధులలో ఎనిమిదిన తేదీన పూరేగింపు జరిపారు. జిల్లా కలెక్టరుకు, పోలీసు సూపరింటెండెంట్‌కు వినతి పత్రం సమర్పించారు.
తెలంగాణా రక్షణలు కొనసాగించాలి ముల్కీకానివారు వెళ్లిపోవాలి, ముల్కీ కానివారి విషయంలో విచారణ జరిపాలి అని నినాదాలు చేశారు.

'ఖమ్మం విద్యార్థి నిరాహార దీక్ష
5 వ రోజు కొనసాగింపు

ఖమ్మం, జనవరి 11 : తెలంగాణా రక్షణల కొనసాగింపుకోసం శ్రీ రవీంద్రనాథ్ నిరాహార దీక్షపూని నేటికి అయిదవరోజు. విద్యార్థులు జట్టుజట్టులుగా అంచలవారీ నిరాహారదీక్ష సాగిస్తున్నారు.
ఆందోళన దృష్ట్యా నీటిపారుదల మంత్రి శ్రీ ఎస్. సిద్ధారెడ్డి పర్యటన వాయిదా వేసుకున్నట్లు తెలుస్తున్నది.
ఖమ్మం, వరంగల్లులలో నిన్న పూర్తి హర్తాల్ జరిగింది.
ఆందోళన పరిస్థితిని సమీక్షించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం రేపు సమావేశం కానున్నది.

—:o:—

బర్మా శరణార్థుల పునరావాసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11 : బర్మా నిర్వాసితుల సంఘం కార్యవర్గంవారు యిటీవల సమావేశమైనారు. శ్రీ బి. డి. భూరణ అధ్యక్షత వహించారు.
ప్రభుత్వంవారు ఋణసౌకర్యం కల్పిస్తున్నందుకు అభినందిస్తూ, వారు యిస్తున్న ఋణాలు చాలవని లేదన్నారు. తగినంత మొత్తం సరాలంలో యివ్వవలసిందిగా కోరారు.
మార్చిలో శరణార్థుల రాష్ట్ర సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

రు. 75 లక్షల విలువగల దొంగ బంగారం స్వాధీనం
5 వేల చేతి గడియారాలుకూడా పట్టివేత

కొచ్చిన్, జనవరి 11 : సింగపూరు, ఇక్కడికు 30 మైళ్ళ దూరంలోవున్న చెట్టువవద్ద సముద్రంలో ఒక నౌకనుంచి కొచ్చిన్ కస్టమ్స్‌శాఖ అధికారులు 75 లక్షల రూపాయల విలువగల 40 వేల తులాల దొంగ బంగారం, ఏడున్నర లక్షల రూపాయిల విలువగల అయిదు వేల చేతిగడియారాలు స్వాధీనం చేసుకున్నారు.
అసిస్టెంట్ కస్టమ్స్ కలెక్టర్ శ్రీ పి. ఎ కాస్టెలిన్ ఆధ్వర్యాన అకస్మికంగా జరిపిన దాడిలో ఏటిని పట్టుకొనటం జరిగింది.
ఈ నౌక సిబ్బంది 12 మందిని స్వాధీనపరిచారు. వీరిలో ఏడుగురు ఆఫీసర్లు, నలుగురు పాకిస్తానీయులు, ఒకరు భారతీయుడు. ఆ నౌకను ఇంకా గాలించడం జరుగుతోంది.
ఈ బంగారాన్ని వంద అరలలో ఒక్కొక్క దానిలో రెండు కణికెలు చొప్పున వుంచి గోనె సంచులలో పెట్టి దాని ఆ సంచులను కొబ్బరి తాళ్ళలో కట్టివేశారు. చేతి గడియారాలు ప్లాస్టిక్ సంచిలో దొరికాయి.
ఈ మొత్తం దొంగ బంగారాన్ని, చేతి గడియారాలను నౌకనుంచి తీసుకుని వచ్చినట్లు కస్టమ్స్, సెంట్రలు ఎక్సయిజు కలెక్టర్ శ్రీ ఎస్. వెంకటరామన్ నేడు చెప్పారు. కస్టమ్స్ అధికారులు ఈ దొంగరవాణా నిలువను పట్టివేసి తయారుచేసి, వాటి విలువను గురించి అంచనా వేయడానికి నిన్న రాత్రి 10 గంటలవేళ పట్టించారు.

'1 నుండి 7 వ తరగతివరకూ తెలుగు.సంస్కృతాలనే నేర్పాలి'
మెట్రిక్యులేషన్‌వరకుసంస్కృతాధ్యయనం నిర్బంధం : శ్రీ అనంతశయనం సూచన

1 వ తరగతినుండి 7 వ తరగతి వరకు పిల్లలకు తెలుగు, సంస్కృత భాషలను మాత్రమే నేర్పాలని, మెట్రిక్యులేషన్ వరకు సంస్కృత అధ్యయనం నిర్బంధం చేయాలని బీహారు మాజీ గవర్నరు శ్రీ ఎమ్. అనంతశయనంఅయ్యంగార్ నేడిక్కడి సూచించారు.
శ్రీ ఏకాదండయ్య పంతులు హాలులో నేటి ఉదయం ఆంధ్రప్రదేశ్ పాట్య విద్యా సంస్థల మహాసభకు శ్రీ అయ్యంగార్ అధ్యక్షత వహిస్తూ, పరిపాలనా వ్యవహారాలు ప్రాంతీయభాషలలో జరుగుతున్నాయి కాబట్టి ఆంగ్లభాషాబోధన తగ్గించాలని కోరారు. విజ్ఞానశాస్త్రం చదివేవారికే ఆంగ్లభాషాబోధన పరిమితం చెయ్యడం మంచిదని ఆయన అన్నారు. ఆంగ్లభాషాబోధనను ఆయన నిరశించారు. దేశ ఐక్యతకు సంస్కృతం బోధన అవసరమని ఆయన అన్నారు. దేశభాషలకు, మన సంస్కృతికి మూలభూత సంస్కృత భాషేనని ఆయన వక్కాణించారు.
అంతకుముందు ప్రాణాచార్య శ్రీ దివి రంగాచార్యులు పతాకావిష్కరణ జరిపారు. శాసనమండలి సభ్యులు, ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ సభ ఉద్దేశాలను వివరించారు. కార్యదర్శి శ్రీ గుండు కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.
శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ, దేశానికి స్వరాజ్యం వచ్చింది గాని సంస్కృతికి స్వరాజ్యం రాలేదని అన్నారు. సంస్కృతం వచ్చినవారే పండితులని ఆయన వివరించారు. ద్రవిడ భాషలలో సంస్కృతం కలసిపోయి వాటిలోని పరిపుష్టి, ప్రభావితం చేసిందని ఆయన చెప్పారు.
జూపూడి యజ్ఞనారాయణ మాట్లాడుతూ, సంస్కృతభాష నిర్లక్ష్యం చేయబడుతోందని, దానివల్ల మనలో జాతీయత లోపించిందేమోననే సందేహం కలుగుతోందని అన్నారు.
శ్రీ దివి రంగాచార్యులు సభను ప్రారంభిస్తూ, ప్రాచ్య విద్యాసంస్థలు ధనాభావంవల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటోందని ప్రభుత్వ గ్రాంట్లు సక్రమంగా రానందున 6 నెలల వరకు కూడా ఉపాధ్యాయులకు జీతాలు అందడంలేదని అన్నారు.
సంస్కృత పాటశాలలపట్ల సమాజం చిన్నచూపు చూస్తున్నందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.
శ్రీ జమ్మలమడగ మాధవరామశర్మ మాట్లాడుతూ, మహారాష్ట్రంలో సంస్కృత విశ్వకళాపరిషత్ స్థాపించాలని, సంస్కృత పండితులకు ఎక్కువ వేతనాలు ఇవ్వాలని, సంస్కృత భాషను సులభ సౌలభ్యం చేస చేసి ప్రజలలో వ్యాప్తి చేయాలని ఆయన కోరారు. విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి మాట్లాడుతూ, తెలుగుకు పరిపుష్టిగా సంస్కృతం నేర్పవలసిన అవశ్యకత ఎంతో కలదని అన్నారు.

శ్రీ కె. రఘురామయ్య

హైదరాబాద్, జనవరి 11 : భారత ప్రభుత్వ పెట్రోలియం రసాయన ద్రవ్యాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేటి ఉదయం కారులో కొత్తగూడెం వెళ్ళారు. వారివెంట శ్రీ జలగం వెంగళరావు ఉన్నారు
శ్రీ రఘురామయ్య నిన్నమద్రాసులో ఇరాన్‌రాజుకు స్వాగతమిచ్చి నేటి ఉదయం హైదరాబాద్‌కు వచ్చారు.
శ్రీ రఘురామయ్య రేపు భద్రాచలం వెళ్ళి మధ్యాహ్నంకు హైదరాబాద్ వస్తారు. సాయంత్రం ఢిల్లీకి వెడతారు.

శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, జనవరి 11 : లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి బొంబాయి నుంచి నేడు ఇక్కడకు వస్తారు. ద్రోణాచలం వెడతారు. 15 మద్రాసుచేరి, 16, 17, 18 రాజభవనంలో బసచేస్తారు.

లండన్, జనవరి 11—
ప్రపంచ బారియన్ మార్కెట్లలో బంగారానికి గిరాకీ తగ్గి, ధర కూడా తగ్గడంలో నిన్న లండన్‌లో వెండికి బాగా గిరాకీపెరిగింది. లండన్ మార్కెట్‌లో వెండి ధర అవున్సుకు మూడుస్థర పెన్నీల దాకా పెరిగింది.
బాగా లండన్ మార్కెట్‌లో బంగారానికి గిరాకీ తగ్గిందని, దీని ధరు అవున్సుకు 20 సెంట్లు తగి పోయిందని వర్తకులు తెలిపారు.

రొడీషియా పై బ్రిటన్ సైనికచర్య అసాధ్యం
కామన్వెల్త్ సభలో ప్రధాని ప్రకటన: నిబ్ మార్ సూత్రాలపై పరిష్కారానికి హామీ

లండన్, జనవరి 11:
రొడీషియాపై బ్రిటన్ దాడి చేయాలనడం తప్పులని, ఇది ఆచరణ సాధ్యంకాదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న త్రోసిపుచ్చుతూ, "ఫియర్ లెస్" నౌకపై తాను చేసిన ప్రతిపాదనలకు తాము ఇంకా కిట్టుబడి వుంటామన్నారు.
కామన్వెల్త్ ప్రధానమంత్రుల సభలో రొడీషియాపై చర్చను శ్రీ విల్సన్ ముగిస్తూ 'ఫియర్‌లెస్' నౌకపై చేసిన ప్రతిపాదనలకు ఆఫ్రికన్ మెజారిటీ పాలన నిర్పడితేతప్ప స్వాతంత్ర్యం ఇవ్వరాదన్న నిబ్‌మార్ సూత్రాలకు మధ్య పొంతనం కుదరడం అసంభవం ఏమీ కాదన్నారు.
శ్రీ ఇయాన్‌స్మిత్ నాయకత్వాన గల రొడీషియా ప్రభుత్వంతో పరిష్కారంలో నిబ్‌మార్ సూత్రాలకి తాము కట్టుబడి వుంటామని శ్రీ విల్సన్ హామీ ఇచ్చారు.
రొడీషియా సమస్యకు రాజ్యాంగబద్ధమైన పరిష్కారం అనంతరం ఆఫ్రికన్ మెజారిటీ పాలన రూపొందించడానికి హామీ ఇస్తూ, బ్రిటిష్ ప్రధానమంత్రి విల్సన్ ఇయాన్‌స్మిత్‌తో "హెచ్.ఎం.ఎస్. ఫియర్‌లెస్" నౌకలో జరిపిన సమావేశంలో ప్రతిపాదనలు చేశారు. నిబ్‌మార్ సూత్రాలను వారు భంగపరిచారని ఇక్కడ కామన్వెల్త్ సభలో పెక్కుమంది వక్తలు విమర్శించారు.
శ్రీ విల్సన్ నిన్న కామన్వెల్త్ ప్రధానుల సభలో మాట్లాడుతూ రొడీషియాపై బ్రిటన్ దాడిచేయడం వల్ల దేశం లోపల, బయట కూడా రక్తపాతానికి దారి తీస్తుందన్నారు.
రొడీషియాకు కోస్తా తీరం ఏదీ లేదని, పొరుగు దేశాలు దీనికి మిత్రదేశాలనీ, బ్రిటన్ దాడికి ప్రయత్నిస్తే, దానిని ఎదుర్కొనగల సామర్థ్యం వాటికి కలదని విల్సన్ అన్నారు. రొడీషియా బ్రిటన్‌కు 6 వేల మైళ్ల దూరంలో వున్నందున విమానదాడి ఆచరణ సాధ్యంకాదని కూడా ఆయన చెప్పారు.
కొందరు ప్రతినిధులు సూచించినట్టు రొడీషియాపై బ్రిటన్ ప్రత్యక్ష పాలనకు కూడా అవకాశ లేదని, కారణం బలప్రయోగం లేకుండా ఇది సాధ్యపడదని ఆయన వివరించారు.
కామన్వెల్త్ సభలో చర్చ సందర్భంలో

మిగతా 4 వ పేజీలో

'దేశోద్ధారకుని ఆదర్శ శక్తి'
దక్షిణాఫ్రికా ఆంధ్ర నాయకుని జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 11 : దేశోద్ధారక విద్యాదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంటి ప్రతిభాన్వితి రచయిత అదుగుజాడలలో ఆంధ్ర కవులు పండితులు నడిచి, ఆంధ్ర భాషావికాసానికి అన్ని విధముల తోడ్పడవలెనని కోరుకున్నాను. ఇంతమంది పెద్దలుగల చిత్రప్రదర్శనములో మా సంస్కృతిని, మా భాషను మా సంప్రదాయమును నిలబెట్టుటకు అర్థించినంతనే తోడ్పడిన శ్రీ దేశోద్ధారకుని దివ్య చిత్రమును ఒక్క దానినే నేను గుర్తింపగలుగుతున్నాను అని దక్షిణాఫ్రికా ఆంధ్ర మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ.జె. నాయుడు ఇవ్వాల సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌సాహిత్య అకాడమీవారు చేసిన సత్కార విందులో మ

ఇప్పుడు రు 5/-పంపుతువాయిదా లపై విక్రయించబడును

STANDARD70
ట్రాన్సిస్టర్ ఆల్ వరల్డ్ 3 బ్యాండ్స్, 8 ట్రాన్సిస్టర్స్, డబుల్ స్పీకర్స్ గలది. స్పెషల్ ఇంగ్లీషులో వ్రాయుండి.
U. S. TRADERS.
P. B No 1480 Delhi.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు నెం. 4/ RV/LCW

డివిజను – విజయవాడ సెక్షన్‌లో గరుడపల్లి మరియు విజయవాడ స్టేషనుల మధ్య కొత్తగా నిర్మించబడుతున్న (గూడ్సు) క్రాసింగ్ స్టేషను ఆవరణలో 1½" మొదలు ¾" వరకు వైజాగపట్టిన్నన, మధ్యస్థ గల రాతి కంకర ప్రోసుగా మార్చుటకై ఈ క్రింది వంతకము దారునికి 29—1—1969 నేడి పా॥ 3 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ధరావత్తు రు 848.

టెండరు డాకుమెంట్లు ఈ క్రింది వంతకంగారు ఆఫీసు నుండి 28-1-1969 తేదీలకు పెట్టు ఒకటికి రు 5-/o(తిరుగు బడు రాదు) రైల్వే రసీదు దాఖలుచేసిపొందవచ్చును.

ఇంజనీరు-ఇన్-చీఫ్, వాల్తేరు.

వైద్యము

నత్తి యుందా? డా॥ నూరత్‌కర్ "ఆంటి స్టమర్ సెట్" వాడి చక్కగా మాట్లాడండి. నీకుబలాభవద్దాడు. Ramakant Bros 480, Shanwarpeth, Poona-2. ఇతరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

చీఫ్ ఇంజనీర్, దక్షిణ జోన్, మద్రాస్-9 వారిచే యీక్రింది రెండు పనులకు టెండర్లు జారీచేయబడుటకై టెండరర్లనుండి అభ్యర్థనలు కోరబడుచున్నవి. 1 వ పనికి 18—1—69 నాటికి, 2 వ పనికి 23—1—69 నాటికి యీ అభ్యర్థనలు చేరునట్లు పంపవలెను. (1) సికింద్రాబాద్‌నందు ఎన్.ఎల్.ఎ. డబ్బుకు, ఆఫీసర్ల భోజనశాల, సింగిల్ ఆఫీసర్ల నివాసములు, నౌకర్ల నివాసములు కట్టుట ఎస్టిమేటు ఖరీదు 9.75 లక్షలు. (2) విశాఖపట్నం, వైర్‌లెస్ రిసీవింగ్ స్టేషన్‌నందు కొన్ని గదులకు ఏర్‌కండిషన్ ప్లాంటు డిస్పైన్, సప్లయి, వెంకోల్పాట మరియు పనిచేయుటకు పనులు చేయుట. ఎస్టిమేటు ఖరీదు రు. 0.96 లక్షలు. ఇతర వివరములకు 8—1—1969 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 683(732)/68

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

No. EBH 2/483—1/68—CED/9-12-68

టెండరు నోటీసు నెం. 10

ఈ క్రింద వివరించిన పనులకు, పి.డబ్ల్యు.డి., హైవేస్, రైల్వేస్, మునిసిపాలిటీస్ మరియు ఆర్.టి.సి. యందు రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (హైదరాబాద్) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాద్‌వారిచే సీల్డు టెండర్లు 20—1—1969 తేదీన మ. 2-30 గంటలవరకు అందుకొనబడి, అదే దినము సా. 3 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హెచ్) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్ వారి ఆఫీసు నుండి 8—1—69 నాడు మొదలు ఆఫీసు పనిచేయు దినములలో పని వేళలో ఖరీదుకు తీసికొనవచ్చును. ఇందుకు సంబంధించిన ప్లాన్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హెచ్) వారి ఆఫీసులో తనిఖీకి లభించగలవు.

పనుల నెం.	పని పేరు	చెల్లించవలసిన ధరావత్తు	పని పూర్తి కావలసిన కాలము	టెండరు షెడ్యూలు ఖరీదు	కంటాక్టు విధానం
1.	హనుమకొండలో బస్ స్టాండ్ కట్టుట.	రు. 890/—	6 నెలలు	రు. పై. 5—20	ఇ-2
2.	నిజామాబాద్ బస్‌డిపోయందు కక్కసులకు చేర్పు, మార్పులు మరియు అభివృద్ధి పనులున్ను సెప్టిక్ టాంక్ నిర్మించుట.	280/—	4 నెలలు	5 20	ఇ-2

రిజిస్టరు చేసికొని కంట్రాక్టర్లుకూడా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి, రిజిస్టరు చేయించుకొన్న వెంటనే టెండర్ల పంపుకొనవచ్చును. ధరావత్తు సొమ్ము రొక్కముగా లేక బ్యాంక్ డ్రాఫ్టుగా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (హెచ్) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., హైదరాబాద్‌వారికి, హైదరాబాద్‌నందు అనివార్యములందుతప్ప మిగత పని దినములందు మధ్యాహ్నము 1 గంటవరకు చేరువట్లు పిపిఐస్ చేయవలెను. ధరావత్తు డబ్బుక్రింద మనియార్డరు లేక చెక్కులు అంగీకరింపబడవు. ధరావత్తు చెల్లించనియెడల టెండరు గుర్తింపబడదు. టెండరు షెడ్యూళ్ళ పోస్టుద్వారా పంపగోరువారు ఆదనంగా రు. 1-50 పోస్టుచార్జీలకై పంపవలెను.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (హెచ్)

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి

బొంబాయి, ఢిల్లీ, కాన్పూరు, ఖర్గపూర్, మద్రాసు.

ప్రవేశ ప్రకటన

పీరోనాటికల్, అగ్రికల్చర్, కెమికల్, సివిల్, ఎలెక్ట్రికల్, (పవర్ అండ్ కమ్యూనికేషన్స్) ఎలెక్ట్రానిక్స్ అండ్ ఎలెక్ట్రికల్ కమ్యూనికేషన్స్, మెకానికల్, మెటలర్జికల్, మైనింగ్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, నేవల్ ఆర్కిటెక్చర్, టెక్స్‌టైల్ టెక్నాలజీలలో 5 సంవత్సరాల డిగ్రీ కోర్సుల యొక్క మొదటి సంవత్సరాలలో ప్రవేశము. 1969 సం॥ నెం 2,3 తేదీలలో నిర్వహించబడు సంయుక్త ప్రవేశ పరీక్ష ఫలితములపై నాధారపడి యుండుటుంది.

ప్రీ యూనివర్సిటీ / సీనియర్ కేంబ్రిడ్జి / ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ / హయ్యర్ సెకండరీ / ప్రీ డిగ్రీ సైన్సు ఎగ్జామినేషన్ సేథమెటిక్స్, ఫిజిక్సు కెమిస్ట్రీలలో / జి.సి.ఇ. 'ఎ' స్థాయిలో ఫిజిక్సు, కెమిస్ట్రీ, మాథమటిక్సులలో లేక సమాన స్టేట్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు నిర్వహించిన ప్రీయూనివర్సిటీ ఎగ్జామినేషన్ లేక బయటి వారికి పరీక్షగా గుర్తింపబడిన మరియొక పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు మరియు సదరు పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరగుటకు అర్హులగుదురు.

అభ్యర్థులకు 1969 అక్టోబరు 1 వ తేదీ నాటికి 16 సం. వయస్సు పూర్తియై యుండవలెను. 2 అక్టోబరు, 53 తర్వాత జన్మించినట్టి అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేయుటకు అర్హులు కారు.

దరఖాస్తు ఫారములు జారీ చేయుటకు ఆఖరు తేది : 21—2—1969

పూర్తియైన దరఖాస్తు ఫారములు స్వీకరించు ఆఖరుతేది : 28—2—1969.

పూర్తి వివరములు గల ప్రకటన, దరఖాస్తు ఫారములు ఈ క్రింది చిరునామాలలోని ప్రధానగా తపాలా ద్వారా (రూ॥ 0—45 స్టాంపులు పంపగలరు) స్వీకరించగలరు. అందింపబడు 28x18 సెం.మీ. సైజుగల కవరు పంపగలరు.

1. సెక్రటరి, అడ్మిషన్ కమిటి,
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి,
కాన్పూరు, P O [illegible],
మద్రాసు - 36.

2. అసిస్టెంట్ ఎడ్యుకేషనల్ అడ్వైజర్
సెంట్రల్ టెక్నికల్ ఆఫీసు ఆఫ్ ఎడ్యుకేషన్
[illegible] రోడ్,
మద్రాసు - 6.

davp 800(18)/68

రచయితలకు సాహిత్య అకాడమీ అవార్డుల ప్రదానం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : ఆధునిక ఆంధ్ర వాఙ్మయములను, హిందీ భాషలోని ఉత్తమ రచయితలుగానున్న రచయిత్రులలోఉత్తమ రచయిత్రిగానున్న ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చేతనిర్ణయింపబడినవారికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న అకాడమీ కొత్త సంవత్సరపు బహుమతులను అందజేశారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో జరిగిన యీ బహుమతి ప్రదానోత్సవమునకు అకాడమీ అధ్యక్షులు డా. జెజ్జాల గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ బహుమతులు డా. నేలబూరి వెంకట రమణయ్య (సాహిత్య సమర్థ) శ్రీయుతులు నాగాబహుమతులై పరదాలార్యులు (కవిత), మహీధరరామమోహనరావు (నవల), రావూరి భరద్వాజ(కథానిక), శ్రీమతి చిలకపాటి శీతాంబ (ఉత్తమ రచయిత్రి), శ్రీ సుందరరెడ్డి వేమూరి రాధాకృష్ణమూర్తి (హిందీ రచయితలు) గారలకు లభించాయి.

ఈ బహుమతులు చెక్కురూపములో అనగా శ్రీ జి. సుందరరెడ్డి, వేమూరి రాధాకృష్ణమూర్తి గారలకు చెరొక రూ. 568 లు, మిగిలినవారికి తలొక వెయ్యినూటపదహార్లు అందజేయటం అయింది.

ఈ సందర్భంలోనే డా. గోపాలరెడ్డి భాస్కర రామాయణం (మొదటి సంపుటం) హరివంశం (పూర్వభాగం) జనపదపురాణం, మీర్జాగాలిబ్ జీవితం, దేశోద్ధారక శ్రీ కాళీనాథుని నాగేశ్వరరావు పంతులుబారి సాహిత్యోపన్యాసములు, చిలకమర్తి నాటకాలు, శ్రీకృష్ణదేవరాయల జాంబవతీ పరిణయం, 19 వ శతాబ్దము సాహిత్యానికి అత్యుత్తమ సేవ చేసిన ప్రముఖుల చిత్రాల సంపుటి, శ్రీకృష్ణ లీలాతరంగిణి అనే పౌరాణిక పుస్తకాలను ఆవిష్కరించారు.

ఈ పౌరాణిక పుస్తకాలు ఆంధ్రప్రజలు అందరికీ వివిధగా అందించటానికి అకాడమీ యిక్కువగా కృషి చేస్తున్నదని, డా. గోపాలరెడ్డి హామీ యిచ్చారు. తెలుగు సాహిత్యంలో మూల కందములైన కావ్యాలు అయిపుండి, పరసమైన ధరలకు లభించేవిగాబట్టి ముద్రణ పూర్తిఅవుతూ వుండగానే, అమ్ముడుపోతున్నవని ఆయన అన్నారు.

అకాడమీ కొత్త యెన్నికలు, కొత్త సంహిత్యాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆంధ్రదేశములో సాహిత్యం మీద అభిమానం వున్నవారందరికీ చెందుతున్నదని అన్నారు. ఎవరో కొందరు సభ్యుల సొత్తు అయినదనీ, వారు గుత్తాధిపత్యానికి కొనుక్కున్నారనేటటువంటివాటి మాటలు సబబయింది కాదనీ, డా. గోపాలరెడ్డి చెప్పారు.

రచయిత్రులు చేరుగావుంటూ, మరొక సంహిత్యాన్ని పెట్టుకుని, ప్రత్యేకార్థంగా ఎందుకు వుండవలసి వచ్చింది అనే విమర్శను కూడా వారు ప్రస్తావించారు. రచయిత్రులు రచనా వ్యాసంగంవల్ల యింతో ఆదేశాన్ని ఉత్సాహాన్ని చూపిస్తూ వున్నారని వారిలో ఉత్తమ రచయిత్రులను తాము గౌరవించుకుంటామనీ తమ కార్యక్రమాలు చేరుగా జరుపుకుంటామనీ, కొంత ఆసక్తిని కనబరిచి నందువల్ల, అకాడమీలోనే రచయిత్రుల సభా సంఘం ఒకటి యేర్పడిందనీ, డా. గోపాలరెడ్డి చెప్పారు. ఆ విధానాన్ని అనుసరించిదే ప్రతి సంవత్సరమూ, వారు అనుసరిస్తున్న ఉత్తమ రచయిత్రి ఒకరికి బహుమతి ప్రకటించటం జరుగుతున్నది అని, ఆయన చెప్పారు.

వాఙ్మయములో బహుమతులు లభించిన నలుగురిని గురించి ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖాధ్యక్షులు ఆచార్య దివాకర్ల వెంకటావధాని, శ్రీమతి చలపాటి సీతాంబ గారిని గురించి శ్రీమతి ఎస్. కృష్ణకుమారి హిందీ రచయితలనుగూర్చి శ్రీ ఫిరోజ్ నిర్మాతగా తమ ప్రశంసా వాక్యాలు పలికారు.

అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం చెప్పారు. సంయుక్త కార్యదర్శి శ్రీ బి. రామరాజు వందనసమర్పణ చేశారు.

ఖమ్మం జిల్లా ఆయకట్టు అభివృద్ధికి రు. 40 లక్షలు

కొత్తగూడెంలో పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ ఐ.జె. నాయుడు వివరణ

కొత్తగూడెం, జనవరి 11:

వర్షాభావ సంవత్సరంలో అసంపూర్తిగా ఉన్న కార్యక్రమాలను పూర్తిగావించడానికి ఖమ్మంజిల్లాకు 40 లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదలచేయు నున్నదని కమిషనర్ శ్రీ ఐ. జె. నాయుడు కొత్తగూడెం పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశంలో పేర్కొన్నారు.

ముప్పుమందు బంగారు జాలు పంపింగ్ పథకం చేబూనడం జరుగుతుందని సమితి గిరిజన సభ్యునికి ఆయన హామీ యిచ్చారు. గిరిజనులకు చెందిన 400 ఎకరాల సాగుకు ఈ పథకం ఉపకరిస్తుంది.

పథకం మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలను రాష్ట్ర అభివృద్ధి మండలికి పంపనందిగా ఆయన కలెక్టరుకు చెప్పారు. పాల్వంచ కొండ పంచాయితీ సమితిలో కుంట ఏర్పాటుకు, లోన్ మంజూరుకు పూనుకోవలసిందిగా కలెక్టరును కోరారు.

సమితి అధ్యక్షులు శ్రీ చేమాల కాశయ్య, బి.డి.ఓ. ఎస్. జనార్దనరావులు పంచాయితీ కమిషనర్‌కు, శ్రీ ఐ. జె. నాయుడు స్వాగతం చెప్పారు.

సింగరేణి బొగ్గు గనులను శ్రీ నాయుడు సందర్శించారు. జనరల్ మేనేజర్ శ్రీ వి. ఎల్. కర్వాండే, ఏజెంటు శ్రీ వి. పరంజపీలు ఆయనకు స్వాగతం చెప్పారు.

తత్వాలపూనేట, భద్రాచలం, కొత్తగూడెం, తిరుమలాయిపాలెం, పధిర, ఖమ్మం బ్లాకులలోని అనేక గ్రామాలను ఆయన చూశారు. పంకరజాతి, జొన్న, బజ్రా, మొక్క జొన్నలకు తగిన ప్రచారంగల పత్రికా ప్రతినిధులలో ఆయన చెప్పారు. పంటలు మంచి రాలుబడిని యిస్తున్నాయి. బోరింగ్ బావులకు, పంపు సెట్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు కావాలని గ్రామావారు కోరుతున్నారన్నారు.

బ్లాకులలో లెక్కలను వద్దతిగా వ్రాయుంచి ఆడిట్ చేయించవలసిన అవసరం కలదన్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాల వసూలు పట్ల శ్రద్ధ వహించవలసి ఉన్నదన్నారు. అవి సక్రమంగా వసూలు చేయకపోతే ఇంకా నిధులు ఇవ్వడానికి చిక్కు కలుగుతుందన్నారు.

600 బావులకు సంబంధించిన ఏరియా అభివృద్ధి పథకాలు కోటి రూపాయలమేరకు ఆమోదించటం జరిగింది. సహకార సంవత్సరం పూర్తి అయేలోగా 35 లక్షల రూపాయలు పంపిణీ చేయాలని సంకల్పించడం జరిగింది. పంచాయితీ సమితి పనుల వసూళ్లలో బకాయిలు ఉంటున్నాయన్నారు.

భద్రాచలంకు మంచినీటి సౌకర్యం

రంగనాయకులు కొండపై రిజర్వాయర్‌కు అవకాశం

కొత్తగూడెం, జనవరి 11 : ముక్కోటి ఏకాదశి ఉత్సవ సందర్భంగా తోడ్పడిన అధికార, అనధికారులను భద్రాచలం దేవస్థానం ధర్మకర్తలసంఘఅధ్యక్షుడు శ్రీ యతి రాజారావు అభినందించారు.

ఈ సంవత్సరం రాజడి ఎక్కువ అని, యాత్రికులు కూడా అధికంగానే వచ్చారని ఆయన అన్నారు. భద్రాచలంలో కాటేజీల నిర్మాణానికి దరఖాస్తులు వస్తున్నాయని, యాత్రిక సదన్‌కి విస్తరణగా 14 గదుల సత్రాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు.

శ్రీరామ కథ విడుదల సందర్భంగా సినీ నటుడు శ్రీ పద్మనాభం యీ రూపాయలు దేవస్థానానికి సమర్పించాడని ఆయన అన్నారు.

శ్రీరామ దేవస్థానంలో మంటపం నిర్మాణానికి పూర్తి ఖర్చు భరిస్తామని అన్నారు.

భద్రాచలం పట్టణానికి మంచినీరు సరఫరా చేయడానికి రంగనాయకులు కొండపై గల స్థల విషయమై ప్రజారోగ్య శాఖకు తెలియజేయడమైంది. శ్రీరామనవమికి ముందుగానే ప్రస్తుతంగల సత్రాలన్నింటికీ వోవర్ హెడ్ టాంకుల ద్వారా నీరు సప్లయి చేస్తారు. చంద్రమపుళి సదనాన్ని అతిథి గృహంగా మారుస్తున్నారు.

ముక్కారు పంటలకు ప్రోత్సాహం

పశ్చిమ గోదావరిలో బహుమతులు ఏర్పాటు

ఏలూరు, జనవరి 11— ప్రస్తుత రాబి సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లాలో 3 పంటలు పండించే పథకానికి ప్రోత్సాహం యిచ్చే నిమిత్తం జిల్లా అభివృద్ధి మండలి నాలు రైతులకు బహుమతులు యివ్వ నిశ్చయించారు.

ఈ బహుమతులను పథకంక్రింద అత్యధిక స్థైన పంట పండించిన రైతుకు ప్రథమ బహుమతి, కింద రు 1200 ఖరీదుచేసే ట్రాక్టర్ స్ప్రేయర్ యివ్వబడుతుంది. ఇదేగాక ఒక రోలింగ్ షీల్డ్ కూడా యివ్వబడుతుంది. పోటీలో రెండవవారుగా వచ్చిన రైతుకు రు 500ఖరీదుచేసే ఒకరేడియోసెట్టు, 1వెండి కప్పు యివ్వబడుతుంది. ఈ పోటీలో పాల్గొనిన యితరరైతులందరికీ పోటీ జ్ఞాపకచిహ్నంగా బహుమతులు, సర్టిఫికెట్లు యివ్వబడుతాయి.

ఈ బహుమతులను పద్ధతిని రైతులు అవలంబించేట్లు ప్రోత్సహించి, వారికి సహాయం చేసిన వ్యవసాయ విస్తరణాధికారులకు, 3 బ్యాండ్ల ట్రాన్సిస్టరు రేడియోలు, గ్రామసేవకులకు 2 బాండ్ల ట్రాన్సిస్టరు రేడియోలు (సుమారు 60 మందికి) యివ్వబడతాయి. బహుమతులన్నీ అభివృద్ధిమండలివారు కాని, వానిని వివిధ పంచాయితీ సమితుల కార్యాలయాలలో జరిగే మండలి సమావేశాలలో ప్రదర్శించడంకూడా జరుగుతోంది. (స్వ.వి)

న్యూఢిల్లీ, జనవరి 11 : బ్యాంకింగ్ చట్టాల సవరణబిల్లుపై రాష్ట్రపతి ఆమోదముద్ర పడడంతో, బ్యాంకుల కమీషన్ నియమకానికి మార్గం సుగమమైంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికార ప్రకటన జరగనున్నది.

పత్రిక

తెలుగు సచిత్ర జాతీయ మాస పత్రిక గాంధిజీ శతవర్ష జన్మదిన సంచిక, ప్రత్యేక వ్యాసాలతో, చిత్ర విచిత్రాలతో, ఆకర్షణీయమైన సుఖచిత్రంతో వెలువడినది. ఏజెంట్లు లేనిచోట ఏజంట్లు కావలెను. వెంటనే 25% కమిషను మినహాయించుకుని కావలసిన కాపీలకు సొమ్ము పంపవలెను. విడి ప్రతిక 50 పైసలు. మేనేజరు, "తెలుగు", 19, బర్డ్‌సన్ ఏవీ, మద్రాసు—1.

Hyco FABRICS

హైకో ఫాబ్రిక్స్

సంక్రాంతి పండుగకు
ప్రత్యేక తగ్గింపు
త్వరపడండి
13.1.69 వరకు మాత్రమే
మా "హైకో ఫాబ్రిక్స్"
అన్ని విక్రయ శాలలలో
మరియు

10%

1. 2 4 487 రాంగోపాల్‌పేట, సికింద్రాబాదు.
2 8/81 స్టేషన్‌రోడ్డు వరంగల్లు గల మాక్లియరెక్స్ కౌంటర్లలో 20% నుండి 50% రిడక్షన్‌తోపాటు 10% రిబేటు కూడా యివ్వబడును.

హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్., నారాయణగూడ, హైద్రాబాదు-29., (ఆం. ప్ర.)

H. A.



ఆంధ్ర అంతటా కనుపించిన అద్భుత ఫలితాలవల్ల సుఫల

అన్ని పంటలకూ అమోఘమైన ఎరువని రుజువైంది!

బాగోస్ పంటలు అనూహ్యమైన దిగుబడి నిచ్చాయని రైతు అంటున్నారు. దీనికి కారణం సుఫల[అమోనియం నైట్రేట్ ఫాస్ఫేట్] అని సగర్వంగా చెబుతున్నారు. అవును. సుఫల నాణ్యతగల మేటి రసాయనపు ఎరువు: అన్ని పైరులకూ పనికి వస్తుంది.

సుఫలను అధిక పరిమాణంలో ఒక్క సంవత్సరం వాడి చూడండి. వరి, చెరకు, జొన్న, పత్తి, పసుపు, పొగాకు, మిరప-ఇతరత్రా కూరగాయల పైర్లనూ పోషించటంలో మేటి అనుకని రుజువైంది. పంటపైర్లకు సుఫల సంపూర్ణ పోషకాహారం. ఎట్టి భూములలోనైనా నిస్సందేహంగా వాడవచ్చు.

బాగోస్ పంటకాలంలో సుఫల పర్యవసానాలను చూచి రైతులు ఆశ్చర్యానికి లోనయారు. కనుకనే రాబి పంటలకు కూడా సుఫలనే వాడాలని నిశ్చయించుకున్నారు. అందుకే ముందుగానే సుఫలనుగాని సేకరించుకొంటున్నారు.

పైర్లు బాగుగా, ఆరోగ్యప్రదంగా పెరగటానికి, పరిపక్వం కావటానికి సుఫలను వాడండి.



సుఫలా
ప్రాంతీయ ఆఫీసు
ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ట్రాంబే యూనిట్
6-10-173, పంజాగుట్ట రోడ్డు, హైదరాబాద్. ఫోను : 87614

ఆహార ధాన్యాల అవాంతర నిల్వలు

70 లక్షల టన్నులు సేకరణకు ఆహార సంస్థ దీర్ఘకాలిక పథకం

న్యూఢిల్లీ, జనవరి 11:

దీర్ఘకాలిక ప్రాతిపదికపై దేశంలో 70 లక్షల టన్నుల ఆహార ధాన్యాల అవాంతర నిల్వలు సమకూర్చాలని భారత ఆహార సంస్థ తలపెట్టింది.

ఆహార మంత్రి అయ్యక్కులు శ్రీ షేనవాజ్ ఖాన్ ఈ విషయం తెలియజేస్తూ, ఆహార ధాన్యాల ఉత్పత్తి (వాటాలవారీ), మిగులు రేట్ల నిల్వల ఎస్కలేషన్ సమస్యలను ప్రస్తావించారు.

అవాంతర నిల్వలు మితమేరకు ఆహార ధాన్యాల సరఫరాలో ప్రత్యేకంగా, రాష్ట్రాల కాలం అయిన మార్పులను, కష్టతరమైనవనీ, అలాగే నిల్వల సేకరణ లక్ష్యాలు సాధించలేనివనీ, అయితే నిల్వల సేకరణ పెంచాలనీ, అలాగే నిల్వల సేకరణ లక్ష్యాలను తగ్గించి అవసరమైన మార్పులు చేయవలసి ఉన్నదనీ అన్నారు.

1968—69 సంవత్సరం (1968 జనవరి 1 నుండి 1969 డిసెంబరు 31 వరకు) 60 లక్షల టన్నుల ఆహార ధాన్యాల సేకరణకు అన్నిచోట్ల 22.6 లక్షల టన్నులు, 20 లక్షల టన్నుల గోధుమ, 47 లక్షల టన్నుల వరి సేకరించారు.

[illegible] 19.7 లక్షల టన్నుల ఈ మొత్తం [illegible] 20 లక్షల టన్నులు [illegible] 10 లక్షల టన్నుల కంటే [illegible]

1967—68 లో 138 [illegible] 1968—69 [illegible] 700 [illegible]

న్యూఢిల్లీ, జనవరి 11— [illegible] 10 లక్షల టన్నుల కంటే [illegible]

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. పుష్య బ. అష్టమి
1969 సం. జనవరి 12 ఆదివారం
తిథి: అష్టమి: ఉ.6.58, చిత్రా:ప.11.11,
నక్షత్రం: తె. 5.22, వర్జ్యం : సా. 4.33
మొదలు 6.5 వరకు.

1969 సం. జనవరి 13 సోమవారం
సోమ, దశమి: రా. 3.09,స్వాతి: ప.10.08,
వర్జ్యం: ప. 3.21 మొదలు 4.50 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యొనరించిన
సర్వవర యుధిష్ఠిరుడు తన మనంబునకుగల దా
నార్థులకు నవి సేయుకునికి
పరాయణుడు పరమ ధర్మపథముల కెక్కెన్
(మహాభారతము)

శ్రీ కీలకనామ సం. పుష్య బ. అష్టమి
ఆదివారం

భారత-పాకిస్తాన్ సంబంధాలు

—:o:—

భారత పాకిస్తానీల సంబంధాలు ఒక విధమైన విషవలయంలో చిక్కుకుపోయినాయి. ఇందుమూలంగా అటు పాకిస్తాన్, ఇటు భారతదేశము గూడా అనేక రకాలైన విపరీతమైన అవస్థలలో పడుతున్నాయి. కొంతమంది — ఈ పరిస్థితి పాకిస్తాన్‌కు ఏదో సుఖంగా ఉన్నదని అనుకొంటూ ఉండటం గోచరిస్తుంది. కాని పాకిస్తాన్ రాజకీయాలను సూక్ష్మంగా పరిశీలించగలవారికి ఇది నిజమని తోచదు. ఒకానొక సమస్యతో 20 సంవత్సరాల పాటు అదేస్థితిలో వేగుతూ ఉండటం ఏదేశానికైనా కష్టంగా విసుగ్గా ఉంటుంది. ఇప్పుడు పాకిస్తాన్‌లో రాజకీయాల సంగతి చూస్తే, అద్భుత బహిర్ముఖత్వం కొంత తగ్గి, అంతర్ముఖీభూతి ప్రబలుతున్నట్లు కనిపిస్తుంది. అటే విదేశాంగనీతిలో, ముఖ్యంగా భారత పాకిస్తానీల సంబంధాలలో యథాస్థితి దత్తి విషయంగా వారు గ్రహిస్తున్నట్లు విదితం అవుతున్నది.

ఈ పరిస్థితి ఒకందుకు మంచిది అనిపిస్తుంది. భారత పాకిస్తాన్‌ల మధ్య సయోధ్యను సాధించడానికి సక్రమమైన ఆలోచనలు చేయడానికి, వాని ఆచరణకు దిగడానికి ఇది తరుణ సమయం అనిపిస్తున్నది. ఇప్పుడు భారతదేశం ఉభయ దేశాల మధ్యను ఉన్న సమస్యల పరిష్కారానికి సమష్టి యంత్రాంగాన్ని ఒకదాన్ని సూచిస్తున్నదంటే, ఈ పరిస్థితి ఇట్టిదని గ్రహించి ఉండటమే ఇందుకు కారణంగా చెప్పవలసి ఉంటుంది.

ఈ సమష్టి యంత్రాంగం సూచనలో కొత్తదనమే లేదు తాష్కెంట్ ఒప్పందంలో ఇటువంటి పద్ధతికి ప్రాతినిధికి ఒక విధంగా నిర్మితమై ఉండనే ఉన్నది. భారత పాకిస్తాన్‌ల మధ్య విభేదాల పరిష్కారానికి తగిన ప్రాతిపదికే తాష్కెంట్ ఒప్పందం అని శ్రీ కోసిగిన్‌కు ఎదురు అందశెంలో ప్రధాని మంత్రి శ్రీమతి గాంధీ అనడంలో ఉన్న అర్థం ఇదే. అయితే ఇందుకు పాకిస్తాన్ ఎంతవరకు కలిసి వస్తుందన్న సమస్య ఉంది కాని అద్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ చేసిన నిర్యుద్ధ సూచన షరతులతో ఉన్నప్పటికీ, అయిన మనస్సులను ఆలోచించి, వ్యవహారాన్ని నడిపించవలసి ఉంటుంది. ఎందుచేత అంటే, భారతదేశం చివిష్యత్తు అంతా భారత పాకిస్తానీలమధ్య సయోధ్యను, సత్సంబంధాలను సాధించడం మీదనే ఆధారపడి ఉంది.

వచేస్తూ ఉన్న శిరు అందులో కొంతివరకు వ్యక్తం అవుతున్నది ఎప్పుడో శ్రీ జవహర్ లాల్ చేసి ఉన్న ఈ నిర్యుద్ధ సంధి సూచనను పూర్వం అనేక సార్లు పాకిస్తాన్ తిరస్కరించి ఉంది. ఇప్పుడు పాకిస్తాన్ అధ్యక్షుడు ఒకటి, అర షరతులు పెట్టి భారతదేశానికి నిర్యుద్ధ సంధి ప్రతిపాదనను చేసినప్పుడు, అందులో ఉన్న ఎత్తుతోపాటు, నిర్మాణాత్మకమైన ఆలోచనను గూడా విడదీసి పరిశీలించవలసి ఉంటుంది.

ఒక విధంగా చూస్తే భారత ప్రధాని చేసిన ఉభయ పక్ష యంత్రాంగం సూచన శ్రీ అయూబ్ చేసిన నిర్మాణాత్మకమైన యోచనకు మరింత ప్రోత్సహించడానికి చేయబడినట్లే తోస్తుంది. ఇప్పుడు శ్రీమతి గాంధీ పాకిస్తాన్ అధ్యక్షుని సూచనను పూర్తిగా త్రోసివేయడం లేదు. ఆయన చెప్పిన సూచనలను నిర్యుద్ధ సంధి వ్యవహారాన్ని యుగవత్తుగా, అనగా ఏక సమయంలో ఎత్తుకుంటే, కొంత పని జరగవచ్చునని ఆమె అభిప్రాయపడుతున్నట్లు తోస్తున్నది. ఇప్పుడు ఈసూచనమరింత విశేషంగా పాకిస్తాన్ ముందు ఉంచబడింది. కాని పాకిస్తాన్ ఏమనుకుంటున్నదీ తెలియడం లేదు అందుకే ప్రధాని మంత్రి లండన్‌లో పత్రికా విలేఖర్ల గోష్ఠిలో — ఇది ఉభయ పక్ష వ్యవహారంగనుక, ఉభయ యంత్రాంగం వివరాలను తాను చెప్పలేనీ అనడం జరిగింది.

కాని ఉభయ పక్షాల మధ్యను సత్సంబంధాల సాధనకు ఇంతమాత్రపు కృషి చాలదు ఈ విషయంలో పాకిస్తానీకన్నా; భారతదేశమే అధిక ఉత్సాహ శక్తిని ప్రదర్శించి వ్యవహారంపై పలసి ఉంది పరిహద్దుల బాడవునా శత్రువులతో ఏదేశానికైనా పోరాడడం కష్టమే చైనాతో వ్యవహారంలో అనేకమైన సమస్యలు ఇనుడి ఉన్నాయి. పాకిస్తాన్‌తో అట్లా కాదు. పైగా చైనానుంచి పాకిస్తాన్‌ను ఎట్లా విడదీయడం అన్నది భారత రాజనీతిలో ఒక ప్రధానాంశం కావలసిన అవసరం ఉంది ఇందుకు కారణాలను గురించి వివరించవలసిన పని లేదు. ఒకసారి గత కాలపు ఆవేశాదిశలను వదిలి పరిస్థితిని సమీక్షించుకోగలిగితే, ఇది ఎందుకో విశదం అవుతుంది. కనుక పెద్ద భారతదేశం ఈ విషయంలో ఇప్పటికిన్నా ఎక్కువ ఉదారత హృదయశక్తిని, మంత్రశక్తిని ప్రదర్శించవలసి ఉంది.

ఈ సత్సంబంధ సాధన సందర్భంలో రష్యా ప్రోద్బలం ఎంతవరకు ఉన్నది అన్న అనుమానం కలగడానికి తగిన కారణాలు కనిపిస్తున్నాయి ఇటీవల మాస్కో సందర్శించి, భారత సంబంధ విధానం రష్యాకు అనుకూలమైన మలుపు ఒకటి తిరుగుతున్నట్లు గోచరిస్తున్నది. ఈ విషయంలో జాగ్రత్త అవసరం. ఒకదేశంయొక్క ఒక విధానం మరొక దేశం యొక్క ప్రోద్బలం పరిణామాలు తగిలి ప్రాతిపదికే తాష్కెంట్ ఒప్పందం ఉన్నదని శ్రీ కోసిగిన్‌కు ఎదురు అందశెంలో ప్రధాని మంత్రి శ్రీమతి గాంధీ అనడంలో ఉన్న అర్థం ఇదే. అయితే ఇందుకు పాకిస్తాన్ ఎంతవరకు కలిసి వస్తుందన్న సమస్య ఉంది కాని అద్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ చేసిన నిర్యుద్ధ సూచన షరతులతో ఉన్నప్పటికీ, అయిన మనస్సులను ఆలోచించి, వ్యవహారాన్ని నడిపించవలసిఉంది. ఎందుచేత అంటే, భారతదేశం చివిష్యత్తు అంతా భారత పాకిస్తానీలమధ్య సయోధ్యను, సత్సంబంధాలను సాధించడం మీదనే ఆధారపడి ఉంది.

దుర్భిక్షపీడిత ప్రాంతాల్లో శిస్తుమాఫీ

రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, జనవరి 11 : రాష్ట్రములో దుర్భిక్షానికి గురి అయిన ప్రాంతాలకు ఈ ఏడాది శిస్తు రెమిషన్ ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని నిన్న రాత్రి వెలువడిన పత్రిక ప్రకటన తెలిపింది.

వరి పండించిన మాగాణి భూములలో ఎకరానికి 150 కిలోగ్రాములకుపైగా పంట పండిన సందర్భాలలో పూర్తిగాను,150 కిలోగ్రాములకంటె 300 కిలోగ్రాములవరకు పంట పండిన సందర్భాలలో సగం మేరకు శిస్తు రెమిషన్ లభిస్తుందని ఆ ప్రకటన వివరించింది.

ఖమ్మంలో విద్యార్థుల ఉద్యమం

ముఖ్యమంత్రి బొమ్మ దగ్ధం

ఖమ్మం, జనవరి 11 : ఇక్కడ విద్యార్థులు ఇవ్వాళ ముఖ్యమంత్రి గడ్డిబొమ్మను తయారు చేసి తగులబెట్టారు.

తెలంగాణా రక్షణలకోసం పాటుపడు ఉద్యమ సందర్భంగా అధికార్ల నిర్లక్ష్యం అమలు జరిపిన నిషేధాజ్ఞలను కూడా ఉల్లంఘించి విద్యార్థులు రోడ్లపై జరిపారు.

ఆ శోభాయాత్రలో ముఖ్యమంత్రి చిత్రపటం తోపాటు, శవపేటికను పుచ్చుకొని వీధుల్లో తిరిగారు. తరువాత ఆ చిత్రపటాన్ని గడ్డి బొమ్మగల ఆ శవపేటికను అంత్యక్రియలలో తగులబెట్టారు. ఇలాంటి ఆందోళనే నల్గొండ, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పాగించదలచు కొన్నట్లు తెలంగాణా రక్షణసమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

రొడీషియా: విల్సన్ ప్రకటన

(5 వ పేజీ తరువాయి)

రొడీషియాపై బ్రిటన్ దాడి జరపాలని జాంబియా అధ్యక్షుడు కెనెత్ కౌండా తన ప్రసంగంలో పట్టిగా కోరగా, మలావీ అధ్యక్షుడు బాండా ఇందుకు వ్యతిరేకత తెలుపుతూ 'ఫియర్‌లెస్' ప్రతిపాదనల ప్రాతిపదికపై ఇంకా చర్చలు జరపాల్సి బ్రిటన్ వైఖరిని సమర్థించారు.

డాక్టర్ జె.రెరె వైఖరిని పెక్కు ఆఫ్రో-ఆసియన్ దేశాలు సమర్థించగా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలానీలు బ్రిటన్‌ను బలపరచిన కౌండా మాత్రం బలప్రయోగం జరపాలని కోరారు.

శ్రీ విల్సన్ విన్నవే సందర్భంలో ఆంక్షలను వేటినైనా తొలగిస్తే వాటిని గురించి సభ్యరాజ్యాలకు బ్రిటన్ తెలియచేయగలదన్నారు. ఆంక్షలను పటిష్టం చేయాలన్న విజ్ఞప్తులకు ఆయన సమాధానమిస్తూ, తమ పరీక్ష పటిష్టంగా వుండాలి కాని, హింసించేదిగా వుండరాదని అన్నారు. 'ఫియర్‌లెస్' ప్రతిపాదనలను శాంతిస్థాపనాదించే సూచనలేవీ లేవని శ్రీ విల్సన్ చెప్పారు. ఈ ప్రతిపాదనలను బ్రిటన్ కనుక ఉపసంహరించుకుంటే రొడీషియాలో జాతి వివక్షత వాదులను మరింతగా ప్రోత్సహించినట్లు కాగలదని ఆయన అన్నారు. ఫియర్‌లెస్ ప్రతిపాదనలు చర్చనీయంగా వుండేంత వరకు ఆంక్షలు అమలులో వుంటాయని ఆయన హామీ ఇచ్చారు.

"ఫియర్‌లెస్ ప్రతిపాదనలు కనుక ఆమోదించబడినట్లయితే ప్రాథమిక ఒప్పందం రూపొందించబడగలదని, అది రొడీషియన్ ప్రజల ముందు పుంచబడగలదని ఆయన చెప్పారు. భావస్వాతంత్ర్యానికి రొడీషియాలో సర్వజనులకు బ్రిటన్ ఒక సంస్థాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. భావస్వాతంత్ర్యం లేకపోయినట్లయితే, ఒక పరిష్కారాన్ని రొడీషియా ప్రజలు కోరడంలేదని కాని ఈ సంఘం దర్యాప్తులో తేలితే, ఈ అంశం ఇంతటితో ముగుస్తుందని, పరిష్కారానికి సమీకరణ పుట్టే విషయం కనుక ఈ సంఘం తెలుపుతే, అప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం కామన్వెల్త్‌తో చర్చిస్తానని చెప్పగలదని ఆయన అన్నారు.

రొడీషియా సమస్య కామన్వెల్త్‌కు సంబంధించిన ముఖ్యమైన విషయమే అయినప్పటికీ, రొడీషియాలో వ్యవహరించవలసిన అంతిమ బాధ్యత బ్రిటన్‌దేనని విల్సన్ అన్నారు.

ఢిల్లీలో ప్రధాని

(1 వ పేజీ తరువాయి

[illegible] ఉన్నారని, కాని ఫియర్‌లెస్ ప్రతిపాదనలను, పాతవి [illegible] కష్టమని తాను భావిస్తున్నానని [illegible] అన్నారు.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి అర్జద్ హుస్సేన్‌తో సమావేశం జరిపారా ? అని ప్రశ్నించగా, తాను ఆయనతో కొద్దిసేపు మాట్లాడానని,కాని ప్రత్యేకంగా సంప్రదింపులు జరుపలేదని అని తెలిపారు.

పాలు సమాధానాలయందు శ్రీమతి గాంధీ [illegible] మంత్రివర్గ సహచరులు, పెక్కుమంది పార్లమెంటు సభ్యులు, సీనియర్ అధికారులు, కేంద్రపాలిత ప్రతినిధులు స్వాగతనిచ్చారు.

కేసు జరుగుతుండగా కోర్టు నుండి వెళ్ళిపోయిన ఖైదీ

కరీంనగర్, జనవరి 11 : పోలీసుల [illegible] ఆరోపణలపై అరెస్టయిన నాజి [illegible] తాలూకు [illegible] శ్రీ భుజ్జాపై వ్యవస్థానంలో కేసు జరుగుతుండగా జడుపు పట్టుకోవాలని మొన్న అయన కోర్టు ప్రయత్నం చేశారు.

న్యాయస్థానం ఒకరాత్రి [illegible] రాజకీయ 'వాకౌట్'లు [illegible] వ్యాయసారి, శ్రీ భుజ్జాపై [illegible]

నవంబర్ 1 వ తేదీ శ్రీ భుజ్జా [illegible] ఆయన [illegible] ఆయన [illegible]

[illegible] శ్రీ భుజ్జా [illegible] ఆయన [illegible]

[illegible] శ్రీ భుజ్జా [illegible] ఆయన [illegible]

రైతులకు నూతన ప్రోత్సాహం

ఇరాన్‌లో పారం కార్పొరేషన్‌లు

ఇరాన్‌లో భూమి సంస్కరణల ప్రత్యక్ష ఫలితం పారం కార్పొరేషనులు—అనగా క్షేత్ర సంస్థలు, ఈ కార్పొరేషన్‌ల పుద్దేశం ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను పెక్కు వర్గాలుగా కలిపి, యంత్రాల ద్వారా వ్యవసాయం సులభతరం చేయడం.

భూమి సంస్కరణల మొదటిదశలో గ్రామాలు వాటిలో పని చేసే రైతులకు పంచిపెట్టబడ్డాయి. ఈ గ్రామాలు కొన్ని యూరోప్‌లోని చిన్నదేశాల వంటివి. పెద్ద భూస్వాములు చెరి ఒక గ్రామం పుంచుకొనడాని, అనుమతించబడింది. — వాటి పరిమాణం, విస్తీర్ణం ఏమయినప్పటికీ.

భూమి సంస్కరణల రెండవ దశలో వ్యక్తి, కుటుంబం స్వాయత్తం చేసుకోదగిన భూమి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించబడింది. ఈ కమతాల పరిమాణం, భూమి సారం బట్టి నిర్ణయించబడింది.

మూడవ దశలో తొలగించబడిన భూస్వాముల స్థానంలో గ్రామీణ సహకార సంఘాలు నెలకొల్పబడ్డాయి. ఈ సహకార సంఘాలు రైతులు కొత్తగా సంపాదించిన భూములను సాగు చేయడానికి తగిన పరపతి, సహాయం కలిగించాలి.

ఈ విధంగా మూడవ దశ చివరకు లక్షలాది కర్షకులు భూస్వాములయ్యారు. ఈ భూములు గిట్టుబాటు అయ్యే కమతాలనడంలో సందేహంలేదు.

అయితే, రైతులే భూమి సహకార సంఘాలను నెలకొల్పాలని ప్రోత్సాహించడం పుద్దేశం భూమి సంస్కరణల వల్ల కొత్తగా ఏర్పడిన సమస్యను పరిష్కరించడానికే ఎక్కువ అవసరమయింది. కానూర్ దీనిని భూమి సంస్కరణోద్యమంలో భాగమని అంతగా అనలేము.

ఇరాన్‌లో భూమి సంస్కరణలు ప్రారంభించక ముందు పెద్ద స్వంత కమతాలు హెచ్చుగా వుండేవి. వాటి యజమానులు మరణించగానే వారి వారసులు పంచుకున్న ఆ కమతాలు పెద్దఎత్తు వ్యవసాయానికి తగినంతగా విస్తారంగా వుండేవి.

భూమి సంస్కరణల అమలు తర్వాత పెద్దఎత్తు కమతాల పద్ధతికి పోని కలిగించే కొత్త ప్రమాదం ఏర్పడింది. ఇస్లామిక్ చట్టం ప్రకారం తండ్రి మరణించగానే అతని ఎస్టేటు పిల్లల సంఖ్యను బట్టి పిల్లలకు, భార్యకు పంచి పెట్టబడుతుంది. అంటే, కుమారులకు చెరి ఒకభాగం, కుమార్తెకు కుమారుల భాగంతో సగంభాగం, విధవరాలయిన భార్యకు మొత్తం ఆస్తిలో ఎనిమిదవ భాగం వస్తాయి.

అందువల్ల, ఇరాన్ భూమి సంస్కరణల చట్టం ప్రకారం భూములు పొందిన రైతు మరణించినప్పుడు, ఇస్లామిక్ వారసత్వ చట్టం ప్రకారం ముక్కలు ముక్కలయి పోతాయి. ఈ కారణంగా పెద్దఎత్తున యంత్ర వ్యవసాయం సాధ్యం కాలేదు.

అప్పుడు పారం కార్పొరేషన్‌ల స్థాపన అనే కొత్త భావం ఉదయించింది. ఇది ప్రపంచంలోనే కొత్త జాతకం. దీని ప్రకారం ప్రతి భూమి ఉన్న కర్షకుడా, తన కమతం పరిమాణం బట్టి పనే ఎనిమి బట్టి ఈ కార్పొరేషన్ వాటాలు సంపాదించవచ్చు. అతడు కష్ట పడి పని చేస్తే ఎక్కువ లాభాలుంటాయి. కాని, అతనికి పెద్ద ఎస్టేటు వుండి, ఇతర రైతులు లాగే పనిచేస్తే, అతడు కూడా కార్పొరేషన్ నుంచి ఎక్కువ లాభాలు పొందుతాడు.

తక్కిన ప్రయోజనాలతో పాటు ఈ పద్ధతి ఎక్కువ డబ్బు కావాల్సిన రైతు కష్టపడి పని చేయడాన్ని ప్రోత్సాహిస్తుంది. అదే విధంగా సోమరి రైతు అతని భూమి ఎంత పెద్దదైనా, కార్పొరేషన్ నుంచి హెచ్చు లాభం పొందలేడు.

ఆ రైతు మరణిస్తే, కార్పొరేషన్‌లోని అతని వాటాలు అతని వారసులకు బదిలీ చేయబడుతాయేగాని, అతని భూమి బదిలీ చేయబడదు. ఈ విధంగా ఇస్లామిక్ వారసత్వపు చట్టం కార్పొరేషన్ పద్ధతికంత పెద్ద ఎత్తు యంత్ర వ్యవసాయానికి భంగకరం కాలేదు.

భూమిని వారసత్వంగా పొందిన వాడు పారం కార్పొరేషన్‌లోని భూమిని సాగు చేయదలచుకోనప్పుడు అతడు మరొక రైతును ఆ భూమిని అమ్మవచ్చు—కాని, ఆ కొన్నవాడు పారం కార్పొరేషన్ సభ్యుడుగానో, గ్రామ సహకార సంఘ సభ్యుడుగానో, లేక కనీసం ఆ ప్రాంతం వాస్తవ్యుడుగానో వుండాలి. వెలుపలివారికి తన కమతాన్ని అమ్మడానికి అవకాశంలేదు. కార్పొరేషన్‌లోని భూములన్నీ చెక్కు చెదరకుండా వుండి, దున్నేవారికే వుండేట్టు చూడడానికి ఈ నియమం ఉద్దేశించబడింది.

ఇంతవరకు ఇరాన్‌లో 11 ఫారమ్ కార్పొరేషన్‌లు స్థాపించబడ్డాయి. అవేవంటే గోల్ పయేగన్ (గోల్‌పయేగన్ రాష్ట్రం) సంషాబాద్ (ఫార్స్ రాష్ట్రం), దర్‌గాజ (హమదాన్ రాష్ట్రం), దీజాజ (తూర్పు అజర్‌బైజాన్), బక్‌నో (కెర్మన్ రాష్ట్రం), జాహ్‌దీ (కెర్మన్‌షా), గరమ్‌సార్ (టెహరాన్), దీజబాద్ (ఖోరాసాన్), చాలేసోతర్ (భక్తియారీ జిల్లా), షిరావాన్ (లోరెస్తాన్), ఫెరా (కుర్దిస్తాన్).

మొదట ఏర్పాటు చేసుకున్న కార్యక్రమం ప్రకారం ఇరాన్ శకం 1347 లో (1968 మార్చి 21 నుంచి 1969 మార్చి లోపల) 10 కార్పొరేషలు మాత్రమే నెలకొల్పాలని ఉద్దేశించబడింది. కాని, భూమి సంస్కరణ, గ్రామీణ సహకార సంఘాల మంత్రిత్వ శాఖ పని నిర్ణీత కార్యక్రమం కంటే ముందుగానే పూర్తి చేస్తున్నది. పరిస్థితి అభివృద్ధి ప్రణాళిక మొదటి సంవత్సరాలలో— 1347 లో— ఇంకా ఆరు నెలల వ్యవధి వుంది.

పారం కార్పొరేషన్‌ల స్థాపనకు అవసరమైన బర్సునంతా ఈ మంత్రిత్వ శాఖ భరిస్తుంది. ఈ మంత్రిత్వశాఖ కార్పొరేషన్‌ల డైరెక్టర్లను ఎన్నికను, మానేజింగ్ డైరెక్టర్లను, ఇన్‌స్పెక్టర్లను ఎన్నికలను తనిఖీ చేస్తుంది. దీనికి అదనంగా ఈ కార్పొరేషన్‌లు స్థాపించబడిన 10 సంవత్సరాల వరకు పన్ను చెల్లించ నక్కరలేదు.

కార్పొరేషన్ సభ్యులకు ఉదారంగా అప్పులు, పశువులు, గ్రాంట్లు, సాంకేతిక సహాయం, తక్కిన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుంది. చాల కార్పొరేషన్‌లలో సాగు గాని భూములు కూడా చేర్చబడుతున్నాయి. దీనివల్ల పెద్దయెత్తున యంత్ర వ్యవసాయం చేయడానికి అవకాశం కలుగుతుంది.

ఈ పారం కార్పొరేషన్‌లు త్వరలో దేశమంతటా స్థాపించబడుతా యనడంలో సందేహంలేదు. ప్రభుత్వం దీనికి ఉదారంగా సహాయం పడుతున్నది కాబట్టి ఇది సాధ్యం. పరిస్థితి ప్రణాళిక చివరకు ఈ కార్పొరేషన్‌లో చేరిన రైతుల రాబడి కనీసం మాటికి సూరు శాతం పెరుగుతుందని అంటున్నారు.

దేశోద్ధారక శత జయంతి

గుంటూరులో 12 వ తేదీన

గుంటూరు, జనవరి 11 : దేశోద్ధారక విశ్వదాత కళా ప్రపూర్ణ, కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారి శతజయంతి ఉత్సవం ఈనెల 12 వ తేదీ ఆదివారం ఇక్కడ జరుగుతుందని ఈ శత జయంతి ఉత్సవ సంఘ అధ్యక్షుడు శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి తెలియచేశారు.

12 వతేదీఉదయం 9వర గంటలకు జిన్నా టవరువద్ద దేశోద్ధారక రోడ్డును డాక్టర్ టి. వి. ఎస్. పశుపతిరావు ప్రారంభోత్సవం చేస్తారు. 11 గంటలకు పురపాలక సంఘం హాలులో నాగేశ్వరరావు పంతులుగారి చిత్రపటాన్ని రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ఆవిష్కరిస్తారు. సాయంత్రం 5 గంటలకు శ్రీ ఏకాదండయ్య పంతులు హాలులో జరుగు శత జయంతి ఉత్సవ సభకు బీహార్ మాజీ గవర్నరు శ్రీ ఎమ్. ఆనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహిస్తారు. శ్రీ చింతమనేని బావయ్య చౌదరి, శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహంపంతులు ప్రభృతులు ప్రసంగిస్తారు.

విజయవాడలోని మాంటిస్సోరి స్కూలు భవనాలు

విజయవాడ మాంటిస్సోరి హైస్కూలు: ఒకదశాబ్దిఅభివృద్ధి

ప్రాథమిక తరగతులతో ప్రారంభమైన ఒక చిన్న స్కూలు పదేళ్ల స్వల్పవ్యవధిలో అత్యధిక విలువగల సొంత భవనాలలో వందల కొలదీ విద్యార్థులతో బృహత్ విద్యాలయంగా రూపొందడమన్నది బహు అరుదు. ఇటువంటి అరుదైన ఎపిసోడ్లో నేడు ఏకాదశ వార్షికోత్సవాన్నిజరుపుకుంటున్న విజయవాడమాంటిస్సోరి హైస్కూలు ఒకటి.

మాంటిస్సోరి విద్య విధానంపై ప్రత్యేక హింపబడిన ఒక గుజరాత్ వ్యాపారి 1953లో 20 మంది బాలబాలికలతో, నలుగురు ప్రాథమిక ఉపాధ్యాయులతో ప్రారంభించిన చిన్న విద్యాలయమే ఇది. అయితే ప్రారంభమైన రెండు సంవత్సరాలలోనే విద్యాలయ నిర్వహణకు అర్థిక లోటువల్ల కష్టతరం ఏర్పడం, విద్యాలయాన్ని మూసివేయాలన్న ప్రతిపాదన ఉన్నప్పుడు ఉండగా 1955లో అనిద్యాలయాన్ని నేటి మాంటిస్సోరి హైస్కూలు సొంతమయ్యేలా చేసింది. గుజరాతీ వ్యాపారి నా పండిన మొలక వాటిసొంతం నిలబి అభివృద్ధి క్రమంలో పడటానికి ఈ విధంగా ఆస్కారం లభించింది.

ఆనాటి ప్రాథమికపాఠశాలకున్నూ 70మంది విద్యార్థులు, 2300మంది విద్యార్థులతో ఉన్నత విద్యాలయంగా పరిణతి చెందింది. అంతేగాక, ప్రస్తుతం 44 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 2 ఎకరాల స్థలంలో 4 లక్షల ఖర్చుతో 34 గదులు గల రెండు అంతస్తుల సొంత భవనం, లాబొరేటరీ, సైకిళ్ళ స్టాండు, ఆర్కెస్ట్రా గదులు, 140 మంది బాలబాలికలకు సరిపడా హాస్టళ్ళు, ఉపాధ్యాయులకు అద్దె లేకుండా నివసించడానికి క్వార్టర్లు ఏర్పడి ఉన్నాయి.

ప్రభుత్వంవారు, ఇవి నిర్మించారు అంటే 42 మేనేజింగ్ కమిటీ సభ్యులు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత విద్యాలయం ఏర్పడటానికి సుమారు 7లక్షలరూపాయలస్థిరాస్తి సమకూర్చు కోగలిగిందంటే ఇందుకు కీ. శే. డాక్టర్ అచ్చమాంబతోడ్పాటు చాలావున్నది. జీవితాంతం ఆమె ఈ విద్యాలయానికి అండ దండగా ఉండేటట్లు ఏర్పాటు చేసింది. దానికి తగ్గట్టుగా ఈ విద్యాలయాన్ని ఎలాగైనా పైకి తీసుకుని రావాలన్న దీక్షతో పాలకవర్గం విశేషించి విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ నిర్విరామంగా కృషిచేశారు. చేస్తున్నారు. వారి సంకల్పం చాలామందికు నెరవేరింది. చక్కని విద్యాబోధన, క్రమశిక్షణగల ఉత్తమ విద్యా సంస్థలలో ఒకటిగా రూపొందినది. దాగా దీనికి స్థానికుల ప్రోత్సాహం విశేషంగా లభించడంలో ఆశ్చర్యం ఏమున్నది !

ప్రస్తుతం దీనిని బాలికల జూనియర్ కళాశాలగా చేయాలని ప్రయత్నిస్తున్నారు. అది కార్యరూపంలో సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ సంప్రదింపులు ఫలించి త్వరలోనే జూనియర్ కళాశాల ఏర్పడుతుందని ఆశించవచ్చు.

—ఒక విలేకరి

1969లో పారిశ్రామిక ఉత్పత్తి పెంపుదల

వాణిజ్య పారిశ్రామిక మండలి అంచనా

న్యూఢిల్లీ, జనవరి 11 : 1967—68 సంవత్సరంలోకంటే 1968—69 సంవత్సరంలో పారిశ్రామిక రంగంలో సుమారు 6శాతం అధికోత్పత్తి జరుగుతుందనీ, 1969 సంవత్సరంలో పారిశ్రామికాభివృద్ధి మరి కొంతవుండగలదని భారత పారిశ్రామిక వాణిజ్య మండలి అంచనా వేస్తున్నది.

1968 డిసెంబరులో అంతమయ్యే త్రైమాస వాణిజ్య నివేదికలో ఈ విషయం పేర్కొన్నారు.

పారిశ్రామిక పురోగతి పూర్తి వేగంతో కొనసాగటానికి, ఈ రంగంలో వున్న అన్ని అడ్డంకులను తొలగించాలని గూడా మండలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఇటీవల ఏర్పడిన మాంద్యంనుండి పరిశ్రమలు ఇప్పుడే కోలుకొంటున్నాయి. అయితే పెట్టుబడి ఇంకా విస్తృతం కావటం లేదని ఆ నివేదికలో పేర్కొన్నారు.

1969—70 సంవత్సరం బడ్జెటులో పెట్టుబడిని ఆకర్షించే చర్యలు అనేకం గైకొనాలని గూడా వాణిజ్య పారిశ్రామిక మండలి విజ్ఞప్తి చేసింది.

పారిశ్రామికాభివృద్ధిని గురించి సమీక్షిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా పారిశ్రామికాభివృద్ధి చెప్పుకోదగినంత మార్పు చెందినట్లు నివేదికలో పేర్కొన్నారు.

వస్త్రాలు, ఆహార ధాన్యాలు, మొదలైన నిత్యవినియోగ వస్తువుల ఉత్పత్తి, మొత్తం పారిశ్రామికాభివృద్ధిలో పోలిస్తే తగ్గినప్పటికీ, పెట్టుబడి నరుకులైన యంత్రాలు, రవాణా సామగ్రి, రసాయనాలు మొదలైన వస్తువుల ఉత్పత్తి పెరిగింది. దీనివలన ఆర్థిక రంగం స్వయం సమృద్ధి సాధించగలదు అని భారత వాణిజ్య పారిశ్రామిక మండలి తన నివేదికలో పేర్కొన్నది.

న్యూఢిల్లీ,జనవరి11: భారతీయమిత్రులు పంపిన శుభాకాంక్షలకు అమెరికా నూతన అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సను కృతజ్ఞతలు తెలిపారు.

దినఫలం

మేషం : వ్యవహారాలకు : జనవరి 12 ఆదివారం తిథి పంచమి. నక్షత్రం పంచమి. 13 సోమవారం తిథి షష్ఠి. ఉదయం గం. 10.8 వరకు నక్షత్రం పంచమి. ఆపైన షష్ఠి.

ప్రయాణాలకు : జనవరి 12 ఆదివారం తిథి పంచమి. సిద్ధయోగం గం. 11.11 వరకు నక్షత్రం పంచమి. (సిద్ధయోగం పంచమి) తరువాత సామాన్యం (ఉభయయోగం పంచమి) 13 సోమవారం తిథి షష్ఠి. ఉదయం గం. 10.8 వరకు నక్షత్రం సామాన్యం (పక్షయోగం షష్ఠి. తరువాత మరణయోగం (శుభయోగం షష్ఠి)

(పర్వదినము, దుర్ముహూర్తము గమనించవలెను.)

జమ్మికుంట: జనవరి 12: ఈ సంవత్సరం [illegible] పనులు సులువుగానే నెరవేరతాయి. [illegible] ఇవి పవిత్రమైన గౌరవ క్రమములో జరుగుతాయి. ఎత్తులో [illegible] పోటీ [illegible] ఉంటుంది. వాగ్వివాదాలకు దిగే సందర్భాలు జాగ్రత్తగా ఉంటాయి. సమయానికి [illegible] ఒక విధంగా [illegible] వస్తుంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతుంది. ప్రయాణాలు ప్రయోజనకరమైనవి. ఆదాయం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో ఇబ్బంది లేదు. [illegible] నక్షత్ర జాతకులు [illegible] వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం [illegible]

వృషభం : మీరు ఇష్టం లేకపోయినా, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది. ఆడంబరం కోసం వ్యయంచేస్తారు. పాత వారితో మాటపట్టింపులు తగవు. రోహిణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం : ఈ దినం మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆర్ద్ర నక్షత్ర జాతకులకు మా

తాష్కెంట్ ఒప్పందం ద్వారా భారత్-పాక్ సామరస్యం

రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 11 : తాష్కెంట్ ప్రకటన తృతీయ వార్షిక ఉత్సవం సందర్భముగా రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఒక సందేశమిస్తూ భారత్ పాకిస్తాన్ సమస్యలను తాష్కెంట్ ప్రకటనను అనుగుణంగా సుముఖముగా, శాంతియుతంగా పరిష్కరించుకొనడంపై యావత్ దేశాలు తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశాయని అన్నారు.

ఉభయదేశాల మధ్య సామరస్యం, అవగాహనల కొత్త శకానికి తాష్కెంట్ ఒప్పందం ఉన్నతమైన ఆశలను రేకెత్తించినదని అయన అన్నారు.

స్వర్గీయ లాల్‌బహదూర్‌శాస్త్రి అయన జోహార్లర్పించారు.

భారత పాక్ సంబంధాలను మెరుగుపరచడానికి తాము చొరవతో తీసుకున్న సత్కర్యలకు పాకిస్తాన్ నుంచి చాలా తక్కువ ఆదరణ వచ్చినప్పటికీ, ఉభయ దేశాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి తాష్కెంట్ ప్రకటన చక్కని ఏర్పాటును సమకూర్చినట్లు తాము విశ్వసిస్తున్నామని అయన చెప్పారు.

నమిష్టి యంత్రాంగం: ఢిల్లీ ప్రతిపాదన

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నూతన సంవత్సరారంభం రోజున పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ద్విపక్ష యంత్రాంగం ఏర్పాటుచేయడానికి గల అవకాశాలను ప్రస్తావించారు.

భారత, పాకిస్తాన్ దేశాలమధ్య నిర్బంధ సంధికి షరతులు పెడుతూ, అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ఇటీవల చేసిన ఒక ప్రతిపాదన గూర్చి వచ్చిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, శ్రీమతిగాంధి ఇలా అన్నారు : నిర్బంధసంధి కుదుర్చుకోవాలని మనం చాలాకాలంగా—మా నాన్నగారికాలంనుంచి—ఆదుర్దా పడుతున్నాం.

ఇతర విషయాలు ముందు పరిష్కారం కావాలని అంటే, నిర్బంధసంధి అర్థరహితమవుతుందని వేరే చెప్పనవసరంలేదు. అయితే జరుగవలసిందే మంటే, ఈ అన్ని విషయాలను ఏకకాలంలో పరిశీలించేందుకు ఉభయపక్షాలు నిర్ణయించుకునే స్థాయిలో ఏదో ఒకరకమైన యంత్రాంగాన్ని—ద్విపక్ష యంత్రాంగాన్ని—రూపొందించుకోవాలి.

పాకిస్తాన్‌తో సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని, ఉభయ దేశాల మధ్య సంబంధాలను మామూలు స్థితికి తీసుకుని రావాలని భారత్‌కు చిత్తశుద్ధితోగల ఆకాంక్షను ప్రధాన మంత్రి చొరవను పరిగణిస్తున్నారు.

ప్రస్తుతం లండన్‌లో ఉన్న శ్రీమతి ఇందిరాగాంధి తాష్కెంట్ ప్రకటన తృతీయ వార్షికోత్సవం సందర్భంగా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు ఒక సందేశం ఇస్తూ, మామూలు సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి సామరస్య, సహకారాలను పెంపొందించుకోవడానికి తాష్కెంట్‌లో చేసుకొన్న వాగ్దానానికి భారత్ పాకిస్తాన్‌లు పునరంకితం కావాలని ప్రతిపాదించారు.

ఉమ్మడియంత్రాంగప్రతిపాదన తాష్కెంట్ ప్రకటనకు అనుగుణంగా చేయబడింది. బల ప్రయోగానికి దిగనాడదని, వివాదాలను శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలని ఉభయులు చేశారు. ఆ ప్రకటనలో అంగీకరించాయి. తాష్కెంట్ ప్రకటనలోని 9వ అధికరణ ప్రకారం, ఇకముందు తమకు వచ్చిన సమస్యలను నిర్ణయించడానికి వీలుగా ఆ చర్యల నిమిత్తమై తమ తమ ప్రభుత్వాలకు నివేదించడానికి భారత్ పాకిస్తానీ ఉమ్మడి సంఘాలను ఏర్పాటు చేయవలసిన అవసరం కలదని రెండు దేశాలు గుర్తించాయి.

పాకిస్తాన్‌తో తనకు గల సమస్యలను ముఖాముఖి సంప్రదింపులద్వారా, ఇతరుల జోక్యం లేకుండా శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న భారత్ వైఖరిని చైనా మినహా ప్రపంచంలోని అగ్ర రాజ్యాలన్ని ఆమోదించాయి.

ఉభయ దేశాల మధ్య సంబంధాలను మామూలు స్థితికి తీసుకుని రావడానికి భారత్ అనేకమైన చొరవలు తీసుకున్నది. వీటిలో కొన్నింటికి పాకిస్తాన్ బదులు చర్యలు తీసుకున్నది. భారత్ గైకొన్న పెక్కు చర్యలలో, భారత్, పాక్ సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనడానికి ద్వైపాక్షిక యంత్రాంగాన్ని నెలకొల్పాలన్నది సరికొత్త చర్య.

అయూబ్‌ఖాన్‌కు పంపిన సందేశంలో శ్రీమతి గాంధి క్రింది విధంగా పేర్కొన్నారు:—

తాష్కెంట్ ఒప్పందం తృతీయ వార్షికోత్సవంవేడుకలు జరుగుతున్నది. మన రెండుదేశాల మధ్య సంబంధాలు మెరుగు పరుచుకోడానికి, మైత్రి, సహకారాలు నెలకొల్పుకొనడానికి తాష్కెంట్‌లో తీసుకున్న ప్రతిజ్ఞకు మనం పునరంకిత మవుదాము.

—:o:—

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

బొంబాయి జనవరి 11 . దేశంలో అసంఖ్యాకంగా ఉన్న రాజకీయ పార్టీలన్నీ పోయి ఏ మూడో నాలుగు పార్టీలుగానో అవతరిస్తే తప్ప ప్రజాస్వామ్యానికి భద్రత లేదని లోక్ సభ సభాపతి శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

ఇంటర్నేషనల్ సెంటర్ ఆధ్వర్యాన భారత దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అన్న విషయంపై శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ ఇన్ని ఇన్ని పార్టీలన్ని సంపేనన్నైనప్పుడే ప్రజాస్వామ్యం బలవర్థక మవుతుందని అన్నారు.

కాశ్మీర్, నాగాలాండ్, చైనా, ప్రచారాలను తరించి, భారత విదేశాంగ విధానాన్ని గురించి ప్రస్తావించి, ఈ సమస్యలు ఒక్క ప్రభుత్వాన్నే గాక, జాతి మొత్తాన్ని ఎదుర్కొంటున్న సమస్యలని అయన హెచ్చరించారు.

అనేక సమస్యలపై ప్రతి పక్షాలకు వికాభిప్రాయం కుదరడం లేదని, అందువల్ల వస్తువిషయపైన చర్చకు ఆస్కారం లేకుండా పోతున్నదని, రాజకీయాలనవంటి సమస్యపై కూడా కాంగ్రెస్ వారే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారని శ్రీ రెడ్డి అన్నారు.

—:o:—

దక్షిణ ఆఫ్రికా ఆంధ్ర నాయకులు 'ఆంధ్రపత్రిక' కార్యాలయ సందర్శనం

హైదరాబాద్, జనవరి 11 : దక్షిణ ఆఫ్రికా ఆంధ్ర మహాసభ ప్రతినిధులు శ్రీ ఎ. పి.ఎం. నాయుడు, శ్రీ ఎజె. నాయుడు కుటుంబ సమేతంగా నిన్న 'ఆంధ్రపత్రిక' కార్యాలయాన్ని సందర్శించారు. నేడు నాగార్జునసాగర్ వెళ్లారు. రేపు మద్రాసు వెడతారు.

సంపూర్ణానంద్ అంత్యక్రియలు

వారణాసి జనవరి 11 : డాక్టర్ సంపూర్ణానంద్ భౌతిక కాయానికి నివాళి సమర్పించడానికి అనేకమంది ప్రముఖులు వారణాసిలో సమకూడారు. సోమవారం సాయంత్రం మణికర్ణికఘాట్‌లో అంత్యక్రియలు జరిగాయి.

డాక్టర్ సంపూర్ణానంద్ కుమారుడు శ్రీ సచ్చిదానంద్ వేదమంత్రాల నడుమ చితికి నిప్పంటించారు. వేలాది ప్రజలు డాక్టర్ సంపూర్ణానంద్ అమర్‌రహే అని నినాదాలు చేశారు.

అంతకుముందు రాష్ట్ర గవర్నరు శ్రీ బి. గోపాలరెడ్డి, తరపున, రాజస్థాన్ ప్రభుత్వం తరపున, సంపూర్ణానంద్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచారు.

—:o:—

ఖమ్మంలో బస్సు దగ్ధం

విద్యార్థుల చర్య

ఖమ్మం, జనవరి 11 : తెలంగాణా ప్రజల రక్షణల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులు మొన్న రాత్రి ఒక ఆర్.టి.సి. బస్సును తగులబెట్టారు. విద్యార్థుల బస్సును ఆపి ప్రయాణికులను దిగిపొమ్మని చెప్పి పెట్రోలు పోసి బస్సును తగులబెట్టారు. అధికారులు ఈ వార్తను ధ్రువీకరించలేదు. (యు.ఎన్.ఐ.)

లండన్, జనవరి 11 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సమందుగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం నిన్నరాత్రి 3 గంటలకు (తెల్లవారితే శనివారం) న్యూఢిల్లీ అయోధ్యేరి వెడతారు.

దక్షిణాఫ్రికా ఆంధ్రులకు దేశోద్ధారకుని జ్ఞానభిక్ష

శ్రీ ఎ.జె.నాయుడు జోహార్లు · దక్షిణాఫ్రికా ఆంధ్రులకు రాష్ట్ర ప్రభుత్వం సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : దక్షిణాఫ్రికా ఆంధ్రులలో దేశాభిమానము, మతాభిమానము, భాషాభిమానము తరతరాలకి నించి ఉన్నదంటే దానికి దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు పెట్టిన జ్ఞానభిక్షే కారణమని, ఆఫ్రికలో ఉన్నా భారత, దేశం వచ్చినా వారిని నిరంతరము స్మరించి వారి ఆత్మకు నమస్కరించి వారి ఆశీస్సులనే సదా కోరుచుంటామని దక్షిణాఫ్రికా ఆంధ్ర మహాసభ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. జె. నాయుడు నిన్న జనసంబంధ శాఖవారు వారి కార్యాలయములో, దక్షిణాఫ్రికా ఆంధ్ర మహాసభ సభ్యులు అయిదుగురి గౌరవార్థం చేసిన సత్కార విందులో మాట్లాడుతూ చెప్పారు. జనసంబంధ శాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ సభకు అధ్యక్షత వహించారు.

జనసంబంధ శాఖ సచివుడు శ్రీ ఎ.జె. నాయుడు శ్రీమతి నాగమ్మ, శ్రీ పి.ఎం. నాయుడు, శ్రీమతి కనకమ్మ, కుమారి లీలావతి నాయుడులకు ఆజంతా చిత్రాల నిర్మల్ ఫలకాలను, ఆనవాళ్లకి శాలువలనుంచి జనసంబంధ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ సత్కరించారు. ఆంధ్రులు ఎక్కడవున్నా, ఆంధ్ర సంస్కృతి ఆంధ్ర భాష యెడ అభిమానాన్ని నిరంతర ప్రవర్ధమానం చేసుకోవాలని, ప్రభుత్వం అండను తోడ్పడాలని ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాన్ని పునరుద్ఘాటన చేస్తున్నామన్నారు. వారి జ్ఞానానికి తోడ్పడడానికి తగిన గ్రంథాలు పంపడం, ఇతర విధాల తోడ్పాటు బరువగుతుందని ఇందుకు ఒక పథకం ఆలోచిస్తున్నామని, సౌరిషస్ ఆంధ్రులకు గ్రంథాలు పంపామని, చెప్పారు. ప్రపంచ ఆంధ్రుల సభ జరిపే సన్నాహాలు చేస్తున్నామని స్వాగత సంస్థలో ముఖ్యమంత్రికూడా ఉన్నారని చెప్పారు.

శ్రీ ఎ.జె. నాయుడు సత్కారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, 1931 దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారు వేదములు, ఉపనిషత్తులుఇతర ప్రధానశ్లోకములను ప్రాతఃకాలము సందు, సాయంకాలమందు, శుభ కార్యాలందు పఠనముచేయుటకుఅభ్యసించుటకు ఆంధ్రపానీయుడు పెట్టిన జ్ఞాన భిక్షను స్మరించి ఆ శ్లోకములను చదివి వారికి జోహార్లు అర్పిస్తున్నామన్నారు. గతంలో ఆంధ్ర దేశమునకు వచ్చినప్పుడు దేశోద్ధారకుని ప్రథమ వర్ధంతిలో పాల్గొన్నామని, వారి దర్శనభాగ్యము తమకు లభించలేదని చెప్పారు. అప్పుడు ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారి దర్శనం చేసుకున్నామని, వారు తమ ఎడల ఎంతో ఆదరాన్ని చూపించారని, ఆంధ్రపత్రికద్వారా ఆఫ్రికాలో తమ భావను నిలబెట్టుకొన్నామని చెప్పారు. దర్బన్‌లో ఆంధ్రులు స్థాపించుకున్న ఆంధ్ర మహాసభకు 17 పాఠశాలలు శాఖలు ఉన్నవని, రోజూ రెండేసి గంటలు తెలుగు భాష బోధనకు తాము ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

పొట్ట కూటికై ఏ వృత్తిని అవలంబించినా ఆత్మోద్ధరణకు ప్రతి వ్యక్తి కృషి చేయాలని అట్టి పెద్దల బోధను తాము మరువలేదని ఉద్ఘాటించారు. 30 ఏళ్ల క్రితం తాము వచ్చినప్పుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులు ప్రభృతుల దర్శనం లభించినదని, మాతృ దేశాన్ని స్వజనాన్ని చూసినప్పుడు కలిగే ఆనందం వర్ణనాతీతమని అన్నారు. ఖండఖండాంతరాలలో ఉన్న సోదరాంధ్రుల భాషాభ్యుదయానికి సంస్కృతి వికాసానికి, ధర్మమార్గావలంబనకు మాతృ దేశంలో ఉన్న ఆంధ్రులు యథాశక్తి సహాయం చేయాలని అర్థించారు.

నిజంగా ప్రపంచ ఆంధ్ర మహాసభ సమావేశం జరిపితే ప్రయోజనకారి కాగలదన్నారు.

సహాయ సంచాలక్ శ్రీ నాగభూషణరెడ్డి అభివందనములు తెలిపారు.

విద్యా వ్యవస్థలో నాణ్యతకు ప్రాధాన్యం

ఆంధ్రప్రదేశ్ ప్రథమ విద్యామహాసభను ప్రారంభిస్తూ మంత్రి పి. వి. ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి) ఏలూరు, జనవరి 11:

విద్యావ్యవస్థ నాణ్యతకు, విద్యార్థులకు దోహదకారి కావాలని, అది కేవలం విద్యార్థుల సంఖ్యకు, ఉపాధ్యాయులకు ప్రాధాన్యమిచ్చే పరిస్థితి అంతరించాలని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి వి. నరసింహారావు నిన్న ఇక్కడి ఆంధ్రప్రదేశ్ విద్యా విషయిక ప్రథమ మహాసభను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

సెయింట్ థెరిసా కళాశాల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటైన ఈ సమావేశానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్. బుల్లయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ నరసింహారావు తమ ప్రసంగం కొనసాగిస్తూ, పరీక్షా పద్ధతి, బోధనాభాష, జూనియర్ కళాశాలల ఏర్పాటు ఇత్యాది విషయాలను ప్రస్తావించారు.

పరీక్షా పద్ధతినిగూర్చి అయన ఇచ్చిన సూచన ఏమీ చేయకపోయినప్పటికీ, ఇది పరిశీలవార్హమైన విషయ మన్నారు.

తెలుగును బోధన భాషగా ప్రవేశపెట్టే విషయం ప్రస్తావించి, ఎలాంటి అవసరాలనైనా తీర్చగలశక్తి, దానికి కలదని శ్రీ నరసింహారావు చెప్పారు. ఆద్యంతం మూడు నాలుగు అర్థాలలో భాషాలు వ్రాయడం దేశంలో ఒక్క తెలుగు భాషలోనే సాధ్యం. అందువల్ల దానిశక్తి ఎలాంటిదో బుజువు అయింది. అయితే ప్రస్తుతం తెలుగులో వ్రాయబడుతున్న విజ్ఞానశాస్త్ర, తదితర పాఠ్యగ్రంథాలలో ఒకే ఒక అర్థం వచ్చేట్లు చూసుకొనడం అవసరం. ఇది ఏమంత కష్టమైనపనికాదు అని కూడా అయిన చెప్పారు

త్వరలో ఏర్పాటు కానున్న జూనియర్ కళాశాలల విషయం ప్రస్తావించి, అధ్యాపకాగల ఆర్థిక వనరులు, అదితర సదుపాయాలు ప్రజల సహాయం ప్రాతిపదికగా ఈ కళాశాలలను నెలకొల్పడం జరుగుతుందని విద్యామంత్రి చెప్పారు. ఈ సందర్భంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొనడం జరుగుతుందనీ, కేవలం వివిధ రకాల అధ్యాపకులకు ఉద్యోగాలు కల్పించే దృష్టిలో వీటిని ఏర్పాటు చేసేది లేదని అయన స్పష్టం చేశారు.

మత. భాషా తత్వాల ప్రమాదం

హైదరాబాద్‌లో శ్రీ చవాన్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : మహాత్మా గాంధి, బాలగంగాధరతిలక్ వంటి మహనీయులు ప్రబోధించిన సిద్ధాంతాలను మట్టుపెట్టే విధంగా దేశంలో తల దూర్చుతున్న మత, భాషా తత్వాలను సమైక్యంగా ఎదుర్కోవాలని దేశాయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్నక్కడ విజ్ఞప్తి చేశారు.

ఈ విధ్వంసకర శక్తుల దోరణులు చూస్తూ ఉంటే దేశ స్వాతంత్ర్యం, సమగ్రత తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొనే సమయం రాబోతున్నదనే భావం తమలో తరచుగా కలుగుతూ ఉన్నదని అయన చెప్పారు.

నిన్న సాయంత్రం రాజధానిలో లోకమాన్య బాలగంగాధరతిలక్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, దేశంలో మతంపైనా, భాషపైనా అల్లర్లు జరుగుతున్నప్పుడు తమకు గత తరం మహా నాయకుడు శ్రీ తిలక్ సూచించిన శాంతి, అహింస, సామరస్యం, సమైక్యతా సిద్ధాంతాలు జ్ఞప్తికి వస్తూ ఉంటాయని శ్రీ చవాన్ అన్నారు.

ఈ సిద్ధాంతాల అవసరము స్వతంత్ర భారత చరిత్రలో ముప్పైన్నరేళ్లు కలుగలేదని, పోయింటూ, ఇప్పుడు వాటిని ప్రజలు అవసరించకపోగే, దేశ శ్రేయస్సు సంపూర్ణంగా దెబ్బతినే ప్రమాదం రాబోతున్నదని అయన హెచ్చరించారు.

కేసరి మరాటా (మట్టు (పూనా) తయారు చేయించి ఇచ్చిన శ్రీ తిలక్ కాంస్య విగ్రహాన్ని మరాటీ గ్రంథ సంగ్రహాలయంవారు ముల్తాన్ బజార్‌తో ఉస్మానియా బాలికల కళాశాల ఎదురుగా ఉన్న పురపాలక ఉద్యానవనంలో ప్రతిష్ఠించారు.

కేసరి మరాటా (మట్టు కాంస్య తిలక్ స్థాపించిన విషయం తెలిసినదే. ఈ సంస్థను ఇప్పుడు శ్రీ తిలక్ మనుమడు శ్రీ జయంత్‌రావుతిలక్ (ఎం.పి.) నడుపుతున్నారు.

శ్రీ చవాన్ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించిన పిమ్మట దాని నిర్మాణ కోసం విగ్రహాన్ని పురపాలక సంఘానికి అప్పచెబుతున్నామని మరాటీ గ్రంథ సంగ్రహాలయం అధ్యక్షుడు జస్టిస్ వి.కె. వైద్య ప్రకటించారు.

ఈ విగ్రహావిష్కరణ సభ వేదికను, గవర్నరు శ్రీ ఇందూభాయ్‌దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సూయిస్, పేరుగల శ్రీమతి కమలాబాయ్ నాయక్, జస్టిస్ గోపాలరావుఎక్బోటేలు అలంకరించారు.

గవర్నరు శ్రీ దేశాయ్ పాల్గొనలేకపోయారు. శ్రీ తిలక్ దేశ సేవకు, జాతీయతా భావాలకు బోధార్థ ఏర్పరిచారు.

శ్రీమతి నాయక్, జాతీయ సమైక్యతకు విగ్రహాల ప్రతిష్ఠపనకు ప్రజలు పరిశ్రమ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మరాటీ గ్రంథ సంగ్రహాలయం అధ్యక్షుడు శ్రీ జి.డి. జోషి వందన సమర్పణ చేశారు.

కె. పి. సి. నాయకుల ప్రసంగాలు

పిలైతే చట్టరీత్యా చర్య : ముఖ్యమంత్రి ప్రకటన

తిరువేంద్రం, జనవరి 11 : కాంగ్రెసు నాయకులు ఇటీవల రాష్ట్రంలో పాదయాత్ర జరిపినప్పుడు ప్రభుత్వంపై తిరుగుబాటు జరుపవలసిందని ప్రజలకు చెప్పినట్లు తెలిసిందనీ, చట్టరీత్యా సాధ్యమైతే వారిపై చర్యతీసుకోవడం జరుగుతుందనీ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడు కేరళ శాసనసభలో తెల్పారు.

కేరళప్రదేశ్ కాంగ్రెసు నాయకులు ఇటీవల జరిపిన పాదయాత్ర సందర్భంగా — రాష్ట్రంలో నిప్పనం ప్రారంభించవలసిందనీ, ఆయుధాల వినియోగంతో విప్లవపోరాటానికి సిద్ధం కావలసిందనీ ప్రజలకు బోధించిన సంగతి ప్రభుత్వం దృష్టికి — వచ్చిందా ? అని మార్క్సిస్టు సభ్య డాక్టరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విషయం చెప్పారు.

అలాంటి ప్రకటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చినవనీ, అయితే ఆ ప్రకటనలలో ఇచ్చితంగా ప్రయోగించబడిన పదజాలం నీమిటో తాము ఇప్పుడు చెప్పజాలమనీ కూడా శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

అవసరమైతే రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి అయినా తాము ఉద్యమం ప్రారంభించగలమని కొందరు కాంగ్రెసు నాయకులు అన్నట్లు కూడా తెలిసిందని అయన చెప్పారు.

—:o:—

తమిళనాడులో రైళ్ల నిలుపుదల

విద్యార్థుల ఉద్యమం కొనసాగింపు

మద్రాసు, జనవరి 11 : ఆకాశవాణిలో ఇంగ్లీషు వార్తాప్రసార వేళలు మార్చు చేసందుకు నిరసనగా ఆందోళన కొనసాగిస్తున్న తమిళనాడు విద్యార్థులు నేడు దక్షిణాది జిల్లాలలో పెక్కుచోట్ల పాసింజరు, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఆలారం గొలుసులలాగి ఆపివేసినట్లు ఇక్కడి దక్షిణరైల్వే ప్రధాన కార్యాలయానికి వార్తలు చేరాయి.

అతుల్య ఘోష్ సభలో దాంబు ప్రేలుడు

కలకత్తా, జనవరి 11: హావురా జిల్లాలోని ఉలుబేరియాలో కాంగ్రెస్ నాయకుడు శ్రీ అతుల్య ఘోష్ ప్రసంగిస్తున్న సభాప్రాంగణం సమీపంలో నిన్నరాత్రి ఒక బాంబు ప్రేలింది. సమీపాలు గాయపడలేదు. బాంబు ప్రేలినచోట చెప్పుగుండు పడిందని శ్రీ ఘోష్ చెప్పారు.

శ్రీ పెరియార్ నిర్యాణానంద 107వ జయంతి ఉత్సవాలు విజయవాడ వివేకానంద స్మారక మందిరంలో ఈ నెల 11 నుండి 14వ తేదీ వరకు నిర్వహింపబడుతాయి.

శుక్రగ్రహం మీదకు ఉపగ్రహం

రష్యాచే ప్రయోగం

మాస్కో, జనవరి 11 : శుక్రగ్రహంపై దిగేటందుకు ఉద్దేశింపబడిన వీనస్—6 ఉపగ్రహాన్ని రష్యా ప్రయోగం చేసింది. శుక్రగ్రహంలోని చీకటిభాగంమీదకు యీ ఉపగ్రహం చెక్కుచెదరకుండా దిగాలన్నదే సోవియట్ శాస్త్రవేత్తల ఉద్దేశం అని టాస్ ప్రకటించింది. ఈవిధంగా యాంత్రికమైన ఉపగ్రహాన్ని, వీనస్‌లో రాత్రి ప్రాంతంలో దింపేటందుకు యిది రష్యా చేసిన తొలి యత్నం అని తెలుస్తోంది.

హైగ్రే మృతి

బెంగుళూరు, జనవరి 11 : మైసూరు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ కె.కె. హైగ్రే నిన్న సాయంకాలం గుండెపోటుతో బెంగుళూరులో మరణించారు. శ్రీ హైగ్రే వయస్సు 62 సంవత్సరాలు.

'రొడీషియా: జాతి ప్రతిపత్తి సమస్య'

భారత ప్రధాని ఉద్ఘాటన: ఆవిధంగా దాని ప్రాముఖ్యం గుర్తించాలని ప్రకటన

లండన్, జనవరి 11:

రొడీషియా సమస్య జాతి విచక్షణా సమస్యకు చెందినది కనుక అత్యంత ముఖ్యమైన సమస్యగా పరిగణించవలసినది అని ప్రధాని శ్రీమతి యిందిరాగాంధి నిన్న ఉద్ఘాటించారు.

లండన్‌లోని భారతీయ జర్నలిస్టులు తమ గౌరవార్థం ఇచ్చిన విందు సందర్భంగా మాట్లాడుతూ శ్రీమతి గాంధి ఆఫ్రికన్‌లకు ఒక సంస్థమీద లేదా ఒక వ్యక్తిమీద వ్రగాడమైన విశ్వాసం ఉన్నంత వరకే పరిస్థితిని మనం అదుపులో ఉంచగలం అని ఆమె అన్నారు.

కామన్వెల్త్‌లో జరిగిన చర్చల ఫలితంపైన ప్రస్తావించగా, చర్చలు ఇంకాకొనసాగుతున్నాయి గనుక తాము ఎటూ చెప్పలేమని, భారత ప్రధాని పేర్కొన్నారు.

వలస పాలన సమస్యపై ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి ఈ పరిస్థితి దేశం నుంచి దేశానికి మారుతున్నది అన్నారు. బ్రిటిష్ ప్రజలే ఈ సమస్య విషయంలో స్వయంగా ఆలోచించుకోవాలి అన్నారు.

జాతుల సమాన ప్రతిపత్తి విషయంలోను జాతి విచ్ఛిన్నతను సంబంధించి బ్రిటన్ కొన్ని సిద్ధాంతాలను కట్టుబడి ఉంటే కామన్వెల్త్ కొన్ని సిద్ధాంతాలను కట్టుబడి ఉన్నది అని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

తూర్పు ఆఫ్రికా ఆసియన్‌ల విషయంలో మనం కొన్ని సిద్ధాంతాలను నియమాలను ప్రకటించగలమేగాని బ్రిటన్‌కు సంబంధించినంతవరకు ఇవ్వ లేమని భారత ప్రధాని పేర్కొన్నారు. ఈ సమస్య ఆసియన్‌లను సమస్యకాదు. బ్రిటిష్ పాస్‌పోర్టులు గలవారే ఇది సమస్య అని ఆమె వివరించారు.

మధ్య ప్రాచ్యం విషయంలో ఏటువంటి పరిష్కారం చేయబడినా, అది శాశ్వతంగా ఉండేదే కావాలిగాని మరింత ఉద్రిక్తతను పెంపొందించేది కాకూడదు. భారత దేశం డా. జార్జ్ జున్నార్ కృషికి దోహదమిస్తుంది అని ఆమె వివరించారు.

భారత్ పాక్‌ల సంబంధాలు

భారత పాకిస్తాన్ సంబంధాల విషయంలో ప్రస్తావించగా, ఈ రెండు దేశాల మధ్య వివాదాలను పరిష్కరించే యంత్రాంగ మొకటి ఏర్పాటుచేయబడాలని ఆమె సమర్థనం ఇచ్చారు.

సభలు-సమావేశాలు

విజయవాడ, జనవరి 11 : విజయవాడ పద్మరు సంగీత సభ జనవరి కార్యక్రమంగా శ్రీ కంభంపాటి అక్కాజీరావు బృందంవారు ఈ నెల 12వ తేదీన సాయంకాలం 6.05 గంటలకు వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో వీణా కచేరి జరుపుతారు.

* * *

దాసిన రాము వ్యాయామ శాల నవోదయం విజయవాడ కొత్తపేట కాంగ్రెసు కార్యాలయంలో దాసిన రాము బృందంచే 13వ తేదీ సాయంకాలం 6 గంటలకు వెయిట్ లిఫ్టింగ్ ప్రదర్శనలు జరుగుతాయి.

* * *

కనకదుర్గ కళాసమితి విజయవాడవారి జనవరి కార్యక్రమంగా శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావుగారి గాత్ర కచేరి 14వ తేదీ సాయంకాలం 6 గంటలకు రైసుమిల్లర్స్ హాలులో జరుగుతుంది.

* * *

విదుబ్రాలు సాహితీపీఠం ఆధ్వర్యాన 12వ తేదీ సాయంకాలం 3 గంటలకు పి.బి.ఎస్. కళాశాల ఆడిటోరియంలో జరిగే సభలో డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారు శ్రీనాథుని కవితా వైభవాన్ని గురించి ప్రసంగిస్తారు.

* * *

విజయవాడ మాంటెస్సోరి ఉన్నత పాఠశాల 11వ వారి కొత్తవం 12వ తేదీ సాయంకాలం 4 గంటలకు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి.నరసింహారావు అధ్యక్షతనజరుగుతుంది.

'చైనా దురాక్రమణ ఖాళీ చేయిస్తాము'

ఉపప్రధాని మొరార్జీదేశాయ్ ప్రకటన

కలకత్తా, జనవరి 11:

చైనా దురాక్రమణ చేసిన భారత్ ప్రాంతాలను తిరిగి తీసుకొనేటందుకు కృత నిశ్చయులమై వున్నామని ఉప ప్రధాని మంత్రి శ్రీ మొరార్జి దేశాయి నిన్నక్కడి ఉద్ఘాటించారు.

భారతదేశంపై కమ్యూనిస్టు చైనా దురాక్రమణ జరిపి అన్యాయంగా భారతీయ ప్రాంతాలను బలప్రయోగంతో హస్తగతం చేసుకుని తిష్ట వేసిందని ఈ పరిస్థితిని కొనసాగనివ్వటం జరుగదని ఉపప్రధాని మంత్రి స్పష్టం చేశారు.

కాంగ్రెసు ఆధ్వర్యాన ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ శ్రీ మొరార్జీ దేశాయ్, చైనా ఆక్రమిత ప్రాంతాలను సంప్రదింపుల ద్వారా తిరిగి తీసుకోవడానికి కాయశక్తులా కృషి జరుగుతుందనీ, అది సాధ్యం కానట్లయితే ఆయుధ మార్గాల ద్వారా దీన్ని నెరవేర్చుకోవాలనీ, కాకుంటే మన స్వరూపాలం అన్నది బలి తమాషాగా మారిపోతుంది అని అయన అన్నారు.

మనం దురాక్రమణ చేయలేదు. చైనా చేసింది దీన్ని ఉపేక్షించకూడదు అన్నారు.

మంగుళూరులో

మంగుళూరు, జనవరి 11 : కళాశాలల పాంచవర్షాపరి తమ సాధక బాధకాలను తెలియజేసుకోవడానికి విద్యార్థులయిన విద్యార్థులమధ్య జరిగిన కలహాలు బల్లారిలో మార్కెటింగ్ సమితిలో రూపాయల అన్నని ధ్వంసం చేసి, ఫర్నిచర్‌ను ప్రక్కనే ఉన్న నదిలో గిరాటు వేశాయి.

తమిళనాడులో విద్యార్థుల ఉద్యమం

మద్రాసు, జనవరి 11 : ఆకాశవాణిలో ఇంగ్లీషు వార్తాప్రసార వేళలు మార్చు చేసందుకు నిరసనగా ఆందోళన కొనసాగిస్తున్న తమిళనాడు విద్యార్థులు నేడు దక్షిణాది జిల్లాలలో పెక్కుచోట్ల పాసింజరు, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఆలారం గొలుసులలాగి ఆపివేసినట్లు ఇక్కడి దక్షిణరైల్వే ప్రధాన కార్యాలయానికి వార్తలు చేరాయి.

మంగళూరులో

మంగళూరు, జనవరి 11 : కళాశాలల పాంచవర్షాపరి తమ సాధక బాధకాలను తెలియజేసుకోవడానికి విద్యార్థులయి

అయిదురాష్ట్రాలలో వ్యవసాయ ఋణ సౌకర్య సంస్థల ఏర్పాటు

న్యూఢిల్లీ జనవరి 11:

1969-70 ఆర్థిక సంవత్సరంలో అయిదు రాష్ట్రాలలోను, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ వ్యవసాయ ఋణసహాయ సంస్థలు నెలకొల్పబోతున్నారు.

అస్సాం, బీహార్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్‌లలోను, మణిపూర్, త్రిపుర కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ ఈ సంస్థలు నెలకొల్పబోతున్నారు.

వ్యవసాయ ఋణ సహాయ సంస్థల వలన వ్యవసాయ దారులకు ఆర్థిక సౌకర్యం కలుగుతుంది.

దేశంలో ఇప్పుడు వ్యవసాయదారులకు ఋణ సౌకర్యాన్ని సహకార సంస్థలే కలుగజేస్తున్నాయి.

పైన పేర్కొన్న అయిదు రాష్ట్రాలలోను రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోనూ సహకార సంస్థలు చెప్పుకోవడగినంత సమర్థంగా ఋణ సౌకర్యం కలుగజేయటం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతాలలోని సహకార సంస్థలు బలపడుతున్న సూచనలు కనుపిస్తున్నటికీ, వ్యవసాయదారులకు అవసరమైన ఋణ సౌకర్యాన్ని కలుగ జేయడంలేదని భావిస్తున్నారు.

వ్యవసాయ ఋణ సౌకర్య సంస్థలు పంటను ఆధారంగా చేసుకుని ఋణాన్ని మంజూరు చేయగలవు.

రాష్ట్రాలలో ఏర్పాటు చేయనున్న వ్యవసాయ ఋణ సంస్థల పెట్టుబడిలో 30 శాతం మొత్తాన్ని, కేంద్రపాలిత ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న సంస్థల పెట్టుబడిలో 50 శాతాన్ని కేంద్రం ఇస్తుంది. పెట్టుబడిలో మిగిలిన భాగాన్ని రిజర్వు బ్యాంకు, రాష్ట్రప్రభుత్వము, స్టేట్ బ్యాంకు, భారత ఆహార సంస్థ భర్తీ చేస్తాయి.

కావ రాణ్ తల్లికి అస్వస్థత

మధురై, జనవరి 11 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు తల్లి శ్రీమతి శివకామి అమ్మాళ్‌కు ఆరోగ్య స్థితి విషమంగా ఉందని తెలుస్తోంది.

శ్రీ కామరాజు తన తల్లిని చూడడానికి హుటాహుటిన స్వస్థలమైన విరుధునగర్ వెళ్లారు.

దొంగ రెస్టీ నోట్లు

గుంటూరులో స్వాధీనం

గుంటూరు, జనవరి 11 : కృష్ణా కుట్టి అనే నడియంతల్లి ఆబూబేకర్‌కుట్టి అనే 30 ఏళ్ల యువకుని స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టర్ (క్రైమ్స్) శ్రీ వై. వి. సత్యనారాయణ మూర్తి మొన్న ఇక్కడ అరెస్టుచేసి, అతనివద్ద 5 పెట్టెల దొంగ కరెన్సీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణకుట్టి కాలికట్ జిల్లా తిరువరంపుడి గ్రామస్థుడు. ఇతనిని ఇక్కడి లక్ష్మీపురంలో అరెస్టుచేసి 1885 రూపాయల నగదు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇతనివద్ద మూడు కారు నెంబరుబోర్డులు పట్టుబడ్డాయి. ఒకటి ఎ.పి.కె. 6959, మరొకటి ఎ.పి.ఎ.937. ఇతనివద్ద పోలీసుకానిస్టేబిల్ దుస్తులు రెండు, హెడ్ కానిస్టేబుల్ యూనిఫారం ఒకటి, టెరికాటన్ దుస్తుల పెట్టెలు 5, హాఫ్‌బరు సైకిలు ఒకటి కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. (స్వ. వి)

కల్కురి అసెంబ్లీ ఉప ఎన్నిక

ఫిబ్రవరి 9 పోలింగ్ : ఎన్నికల కార్యక్రమం ఖరారు

న్యూఢిల్లీ, జనవరి 11 : కల్కురి నియోజక వర్గానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఉప ఎన్నిక కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం ఖరారు చేసింది.

శ్రీ గోపాలరెడ్డి ఎన్నిక చెల్లనేరదని తీర్పు రావటం మూలంగా ఈ ఉప ఎన్నిక జరపవలసి వచ్చింది.

నామినేషన్‌లు దాఖలు చేయుటకు ఆఖరు తేది జనవరి 17, పరిశీలన జనవరి 18, ఉపసంహరణకు ఆఖరు తేది జనవరి 20, అవసరం అయితే పోలింగ్ ఫిబ్రవరి 9న జరుగుతుంది.

లారీ ప్రమాదంలో ఒకని మృతి

రాజమండ్రిలో దుర్ఘటన

రాజమండ్రి, జనవరి 11: మొన్న సాయంత్రం ఆరు గంటలకు అప్పుడే బస్సు దిగి వస్తున్న ఒక ప్రయాణికుని ఒక లారీ ఢీకొనగా అతడు మరణించాడు. మరి ఇద్దరికి తీవ్రంగా గాయాలయినాయి. తరువాత బియ్యంబస్తాలుగల ఒక ఎడ్లబండిని ఢీకొన్నది.

దుపరి తాలూకా కార్యాలయం ప్రహరీగోడను ఢీకొని ఆగిపోయింది. లారీ డ్రైవరును, క్లీనరును పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. డి.ఎస్.పి. నరసింహులునాయుడు వర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ రాఘవరావు, టూ టవున్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణంలు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి).

తక్కువ హాస్టళ్లు హెచ్చు విద్యార్థులు

రాష్ట్ర ఆదివాసుల మహాసభలో మంత్రి శ్రీ సిద్ధారెడ్డి సలహా

విజయవాడ, జనవరి 11 : ఆదివాసి, సంచార, విముక్త జాతుల సమగ్రాభివృద్ధికి అడవుల ప్రాంతాలలో నివసించే గిరిజనులకు, మైదాన ప్రాంతాలలో నివసించేవారికి వేరు వేరు సలహా సంఘాలు వుండటం అవసరమని తాము అభిప్రాయపడుతున్నట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి నిన్న సాయంత్రం యిక్కడ గాంధీ నగరం హైస్కూలులో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి, సంచార, విముక్త జాతుల మహాసభ బహిరంగసభలో ప్రసంగించారు.

సక్రమంగా నిర్వహింపబడుతున్న యీ జాతుల హాస్టళ్లకు గ్రాంటులు ఎక్కువచేసి దుర్వినియోగం జరుగుతున్న హాస్టళ్లను మూసివేయటం జరుగుతుందని హెచ్చరించారు.

విద్యార్థుల సంఖ్యను ఎక్కువచేసి, తక్కువ హాస్టళ్లలో ఎక్కువమంది విద్యార్థులకు బస్తీ ప్రాంతాలలో నివాస భోజన వసతిసౌకర్యాలు కలుగజేయాలని ఆయన అభిప్రాయం ప్రకటించారు.

ఆహ్వానసంఘ అధ్యక్ష ప్రసంగాలు జరిగిన తరువాత మంత్రికి అనేక సన్మానపత్రాలు సమర్పించబడ్డాయి. శ్రీ పొన్న కోటయ్య ఉప రాష్ట్రపతి శ్రీ గిరి ప్రభృతుల నుండి వచ్చిన సందేశాలు వినిపించారు.

అనంతరం పిన్నమనేని కోటేశ్వరరావు, డా. టి. వి. ఎస్. చలపతిరావు (ఎం. ఎల్. ఏ), శ్రీ అక్కినేని భాస్కరరావు (ఎం. ఎల్. ఏ), చిర్రావురి నాగభూషణాచారి, కత్తుల సాంబయ్య (ఎం. ఎల్. ఏ) ప్రసంగించారు.

శ్రీ శీలం సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ తీర్మానాలు చేయటంకన్నా అవి అమలు కావటం ముఖ్యం. అయితే వాస్తవదృష్టిని మరవకూడదు. స్వాతంత్ర్యం అందరికీ వినియోగం కావాలని గాంధీజీ ఎంతో యోచించి ఒక్కొక్క శాఖను ఒక్కొక్కరికి వప్పగించారు. శ్రీ ఠక్కర్‌బాబా యిందుకు ఎంతో కృషి చేశారు. శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షులుగా అఖిల భారత సంఘం కృషిచేస్తోంది. ప్రభుత్వం తరపున లోపం జరుగుతుందని అనుకోటం పొరపాటు. ఈనాటి పరిస్థితికి కొన్నివేల సంవత్సరాల పరిస్థితులుకారణం. ఒక్కరోజులో అంతా మారుతుంది అని అనుకోటం పొరపాటు. మన ఆర్థిక పరిస్థితులవల్ల సంఘంలో ఏతరగతి అవసరాలను తీర్చలేకుండా వున్నాము. అయినా యీ జాతులపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపబడుతోంది. అందులనే యీ జాతుల వారిని సాంఘిక సంక్షేమశాఖనుండివిడతీసి, ప్రత్యేకశాఖ ఏర్పాటు చేసి, ప్రత్యేక డైరెక్టరును నియమించటం జరిగింది. అడవుల ప్రాంతపు గిరిజనులకు ఒక సలహా సంఘం, మైదానపు ప్రాంతాల వారికి వేరొక సలహాసంఘం నియమించాలని ఆలోచిస్తున్నామన్నారు. అడవుల ప్రాంతాల వారికి 70 హాస్టళ్లున్నాయి. మైదాన ప్రాంతంలో 167 హాస్టళ్లున్నాయి. 5 వేల విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ సంవత్సరమే మరో 3000 మంది విద్యార్థులకు మొత్తం 50 హాస్టళ్లు ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం. వచ్చేసంవత్సరానికి హాస్టలు విద్యార్థుల సంఖ్య 16 వేలమందిని చేయాలనిఅభిప్రాయం. కాని వారందరికీ బాగా చదువు వచ్చేబాధ్యత మీ కార్యకర్తలు తీసుకోవాలి. చదువుబాగా రాను సెంట్రల్ హాస్టళ్లు కొన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆలోచిస్తున్నాము. ప్రస్తుతానికి జిల్లాకొక సెంట్రల్ స్కూలుతో ప్రారంభం చేద్దామని అనుకుంటున్నాము. ప్రతి కుంలో కనీసం వందమందైనా చదువుకున్నవారిగా తయారు చేయాలి.

ప్రస్తుతం ఎరుకుల, సుగాలి, లంబాడి కులాలు కొంచెం ముందుకు వచ్చాయి. వారిలో కొందరు పైకి వచ్చి కృషి చేస్తున్నారు.

ఇండ్ల స్థలాలకోసం ఈ సంవత్సరం రెట్టింపు డబ్బు కేటాయించారు. ఇల్లు కట్టుకోటంకోసం వంద రూపాయలు కూడా మంజూరుచేశారు. వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ చేయవచ్చు.

ప్రభుత్వ పోరంబోకులు ఫారెస్టు భూములను, చెరువుగట్టులు మొదలైన భూములు హరిజనులకు, గిరిజనులకు కేటాయిస్తున్నాం. భూములిచ్చినా నీటివనరులు లేకపోతే లాభం లేదు. ఈ జాతులకు వినియోగపడే చెరువులు, ఆనకట్టలు ఏర్పాటు చేసి కాలవలుఏర్పాటు చేస్తారు. హాస్టలు బాగా నడవాలంటే వంద మందయినా విద్యార్థులుండాలి. బాగా నిర్వహింపబడుతున్న హాస్టళ్లకు డబ్బు ఇంకా పెంచుతాము. ఈ హాస్టళ్లు బస్తీల దగ్గర ఉండటమే మంచిది. తక్కువ హాస్టళ్లలో ఎక్కువమంది విద్యార్థులు ఉంటే మంచిది అని సూచించారు. ఈ తరములో విద్యార్థులగానున్నవారిని బాగు చేస్తే ఇక పరిస్థితులు బాగుపడతాయి.

విజయవాడ మునిసిపాలిటీ అధికారులు ఈ జాతులకు ప్రధానవృత్తిగా వినియోగపడుతున్న పందులను చంపటం పట్ల నిరసన తెలియజేస్తూ, ఇటువంటి దుష్కృత్యాన్ని ఆపవలసిందిగా కోరుతూ తీర్మానించారు. పీనుపందులు పెంపకం లాభదాయకం కాదని, అందువల్ల మామూలు పందులనే ఎక్కువగా పెంచడాన్ని ప్రోత్సహించాలని కోరారు.

రాష్ట్ర ప్రచార సంఘం నెలకొల్పాలని నామమాత్రపు ఫారెస్టు భూములను ఈ జాతులవారికి కేటాయించాలని ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, హాస్టళ్ల సంఖ్య పెంచాలని, అనేక తీర్మానాలు చేశారు.

బీహార్‌లో కాంగ్రెసేతర పార్టీల మధ్య పోటీ : లిమాయే విచారం

పాట్నా, జనవరి 11 : బీహార్ మధ్యంతర ఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెసేతర పక్షాలు తమ మధ్య ఎన్నికల సర్దుబాట్లుచేసుకొనకుండాఅనేకచోట్ల ఒకదానిపైఒకటి పోటీ చేయటంపై పార్లమెంటు సభ్యుడుశ్రీ మధు లిమాయే నిన్న విచారం వ్యక్తం చేశారు.

విలేఖరులతో శ్రీ లిమాయే నిన్న ప్రసంగిస్తూ మొత్తంమీద కాంగ్రెసేతర పక్షాలమధ్య ఎన్నికల సర్దుబాట్లు లేకపోయినప్పటికీ శాసన సభలో కాంగ్రెసేతర పక్షాలకు మెజారిటీ వుండేటట్లు చేయటానికి అవి ఒక నిర్ణీత కార్యక్రమాన్ని ఆమోదించటం అవసరం అని అన్నారు.

బీహార్ మధ్యంతర ఎన్నికలలో ఎస్.ఎస్. పి. పి. ఎస్. పి., లోక్‌తాంత్రిక్ కాంగ్రెస్ పార్టీలు ఒక ఐక్య సంఘటనగా రూపొందాలి.

మధ్యంతర ఎన్నికలఅనంతరం కాంగ్రెస్‌తో పాటు మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుకు గాని, కాంగ్రెస్‌తో ఎటువంటి పొత్తుకుగాని తాము అంగీకరించబోమని కాంగ్రెసేతర పక్షాలు స్పష్టంగా ప్రకటించాలని శ్రీ లిమాయే కోరుతున్నారు.

ఉత్తరప్రదేశ్ బీహార్‌లలో ఎన్నికల దోరణి గురించి శ్రీ లిమాయే చెబుతూ ఈ రాష్ట్రాలలో కాంగ్రెస్ వ్యూహం, ముఖ్యంగా ప్రధాని ఇందిరాగాంధి వ్యూహం స్పష్టంగా తెలుస్తూనే వున్నదని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ భారతీయ క్రాంతిదళ్‌లో ఏదో ఒక విధమైన ఒప్పందానికి ప్రయత్నించగలదు. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఎల్. సి. డి. లో పొత్తు కుదుర్చుకొంటుంది. అని ఆయన అన్నారు.

వాయిదాలచెల్లింపు పైట్రాన్సిస్టరు

రు. 320 విలువ గల ప్రపంచ ప్రఖ్యాతి నెలకొన్న ఆల్ ఫిలిప్స్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలకు రు. 10 వంతున చెల్లించి పద్ధతిపై పొందండి. ప్రతి గ్రామమునకు పట్టణమునకు సంప్రగలము. నేడే వ్రాయండి

TELE-CENTRE (APM-10)
P.B. 1484 Delhi-6.

శ్రీ మోహన్ స్వరీ
572 పేజీలు గలది
పోస్టుపై జు పుల్ క్యాలో నెలకు రు 2-25

శ్రీ మోహన్ ప్యాస్ "కీ"లు
3 నుంచి 10 వ తరగతి వరకు
అన్ని సబ్జక్టులకు లభించును

శ్రీ మోహన్ బుక్ డిపో,
సామారంగం చౌక్, విజయవాడ—1.



దగ్గు, జలుబులు నీర్సమును కలిగిస్తాయి — యితర వ్యాధులకు దారితీస్తాయి

బలము మరియు ఆరోగ్యమునకు
వాటర్‌బరీస్ కాంపౌండ్
త్రాగండి

దగ్గు, జలుబులతో రోగ నిరోధక శక్తిని గోల్పోతారు. మీరు నీర్సముగా వుంటారు. అటువంటప్పుడు మీకు యితర వ్యాధులు సోకే అవకాశముంటుంది. గనుక వాటర్‌బరీస్ కాంపౌండ్ క్రమంగా త్రాగండి. దీనిలోగల ఓషధులు ఆకలిని వృద్ధి పరుస్తాయి, కోల్పోయిన శక్తిని తిరిగి చేకూరుస్తాయి. యితర వ్యాధులు కలగకుండా రోగ నిరోధక శక్తిని యిస్తాయి. దీనిలో చేర్చబడిన 'క్రియొసోట్' మరియు 'గయోకోల్' దగ్గు, జలుబుల నుండి ఉపశమనము కలిగిస్తాయి.

వాటర్‌బరీస్ కాంపౌండ్—
అత్యంత నమ్మకమైన టానిక్

WH 7986 TL

వార్నర్-హిందుస్తాన్ లిమిటెడ్

గుంటూరు, విజయవాడల మధ్య
కీలక స్థానంలో కొత్త కాలనీ
సరసమైన ధరలకు ఇళ్ల స్థలాలు

ఆంధ్రా యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం బోర్డుకు ఎదురుగా, ట్రంక్ రోడ్ పక్కనే. వివిధ విస్తీర్ణములు గల ప్లాట్లు అమ్మబడును. ఈ స్థలం విజయవాడకు 12½ మైళ్ళు గుంటూరుకు 8½ మైళ్ళు. పై రెండు నగరాలను కలిపే కొత్త బస్తీకేంద్రంగా ఇక్కడ "శ్రీనగర్ కాలనీ" నిర్మింపబడుతుంది.

ఈ పరిసరాలలో అమ్మబడుతున్న స్థలాలలోనే చౌక ధరలో నీరు, ఇతర వసతులు లభించే ప్లాటులు ఇవే.

మా ఈ దిగువ ప్రతినిధులతో సంప్రదించండి :

ఎ. వి. రాఘవరావు,
పోస్ట్ నెం. 1032, నల్ల చెరువు వద్ద
గుంటూరు.

టి. కె. ప్రసాదరావు, బి.ఎ.,
హైస్కూలు రోడ్ 2, ఏటమూరు
విజయవాడ-6
పోస్ట్ నెం. 6958

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar Vijayawada—3 Editor : S. Sambhu Prasad, Phone : Vijayawada 5667 5226.